# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

11.03.2026 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 230 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

3

## ఎఫ్‌డీఐపై కేంద్రం కీలక నిర్ణయం

నిబంధనల సవరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
చైనా పెట్టుబడులపై ఆంక్షల సడలింపు!
భూసరిహద్దు దేశాలకు ఊరట..
దివాలా చట్టాల్లోనూ మార్పులు

2



**న్యూఢిల్లీ, మార్చి 10:** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌తో భూసరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులపై గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న కఠిన నిబంధనలను కేంద్రం కొంతవరకు సడలించింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిబంధనల సవరణకు ఆమోద ముద్ర వేశారు. ఈ నిర్ణయంతో చైనా సహా పొరుగు దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు మార్గం సుగమం కానుంది.

## అవినీతి ప్రాధాన్యాంశం తొలగించాం

- పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం
- సుప్రీం కోర్టుకు ఎన్సీఈఆర్టీ బహిరంగ క్షమాపణలు

3






# మూడేళ్లలో పంచాయతీలకు శాశ్వత భవనాలు

### హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్, మార్చి 10:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులు, మంత్రులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భేటీ అయిన డిప్యూటీ సీఎం.. హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీ) ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు త్వరలోనే ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ పూర్తిగా గిరిజన ఏజెన్సీల

మిగతా 2 లో



## భూ సర్వేలో 'రోవర్ల' విప్లవం

రెవెన్యూలో పారదర్శక పాలన!
ఒకే గొడుగు కిందకు రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు
బడ్జెట్ సమీక్షలో మంత్రి పొంగులేటి వెల్లడి

2



## నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!

2

తెలంగాణను మేటి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం!
పర్యాటక అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం



### జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

### చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్

- విపక్ష నేతను మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక

2

## దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే ఎస్మా ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ భేటీ

## ప్రభాకర్‌రావుకు 'సుప్రీం' ఊరట!

షరతులతో ముందస్తు బెయిల్

2





## పశ్చిమాసియాలో రణరంగం

బాలిస్టిక్ క్షిపణిని కూల్చిన సౌదీ

2

# కొత్త గవర్నర్‌కు ఘనస్వాగతం

- హైదరాబాద్ చేరుకున్న శివప్రతాప్ శుక్లా
- విమానాశ్రయంలో స్వాగతం పలికిన సీఎం, మంత్రులు

2

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనస్వాగతం లభించింది.





# కొత్త గవర్నర్‌కు ఘనస్వాగతం

**హైదరాబాద్, మార్చి 10:** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనస్వాగతం లభించింది. కొత్త గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి (లేదా రామకృష్ణారావు), డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విమానాశ్రయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, గవర్నర్ భారీ భద్రత నడుమ నేరుగా రాజ్‌భవన్ (లోక్‌భవన్)కు చేరుకున్నారు.

### నేడు ప్రమాణ స్వీకారం?

నూతన గవర్నర్ బాధ్యతలు స్వీకరించేందుకు వీలుగా రాజ్‌భవన్‌లో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న శివప్రతాప్ శుక్లా, గతంలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా కూడా సేవలందించారు. తెలంగాణ రాజకీయ, పరిపాలన పరిణామాల దృష్ట్యా కొత్త గవర్నర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రభాకర్‌రావుకు 'సుప్రీం' ఊరట!



**హైదరాబాద్,మార్చి10 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించాల్సిందేనన్న జస్టిస్ నాగరత్న ధర్మాసనం సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లకూడదని ధర్మాసనం పేర్కొంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావు గత డిసెంబర్ నెలలో సిట్ ఎదుట లొంగిపోయారు. ఆయన్ని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు సిట్‌కు సుప్రీంకోర్టు అనుమతించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, దర్యాప్తు అధికారి వెంకటగిరి విచారించారు. ప్రభాకర్ రావు వినియోగించిన జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల సమాచారం గురించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావును గత డిసెంబర్ నెల 19 వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచి విచారించారు. సిట్ కార్యాలయంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిట్ విచారణలో తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లాంటి డివైజ్‌ల పాస్‌వర్డ్‌లు తనకు గుర్తు లేవని ప్రభాకర్‌రావు చెప్పడంతో సుపరిచితమైన పది ఆప్షన్లను ఎంచుకొని పాస్‌వర్డ్‌లను గుర్తించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆయనకు స్పష్టం చేసింది. ఆ ప్రయత్నంలోనే ప్రభాకర్‌రావు కొన్ని పాస్‌వర్డ్‌లను చెప్పడంతో ఆయా డివైజ్‌లను తెరిచి ఎఫ్?ఎస్?ఎల్?లో డేటాను రిట్రీవ్ చేయడంపై సిట్ దృష్టి సారించింది. వాటిల్లోని డేటాను తొలగించినట్లు ఎఫ్?ఎస్?ఎల్? విశ్లేషణలో తేలింది. అదే విషయమై నాడు సిట్ ప్రశ్నిస్తే డివైజ్‌ల్లోని తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే తొలగించానని ప్రభాకర్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలంలో వాస్తవమెంత అని తెలుసుకునేందుకు జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాలను లోతుగా విశ్లేషించడంపై సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఎఫ్‌డీఐపై కేంద్రం కీలక నిర్ణయం

### నిబంధనల సవరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, మార్చి 10:** 2020లో లద్దాఖ్‌లోని గల్వాన్ లోయ వద్ద భారత్-చైనా సైన్యాల మధ్య జరిగిన ఘర్షణల తర్వాత కేంద్రం 'ప్రెస్ నోట్-3'ని అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి సరిహద్దు దేశాల కంపెనీలు భారత్‌లో పెట్టుబడి పెట్టాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉండేది. తాజాగా ఈ నిబంధనల్లో కొంత సడలింపు కల్పించడం ద్వారా పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, భారత్‌లో మొత్తం ఎఫ్‌డీఐలో చైనా వాటా కేవలం 0.32 శాతం (2.51 బిలియన్ డాలర్లు) మాత్రమే ఉన్నప్పటికీ, రెండు దేశాల మధ్య వాణిజ్యం మాత్రం భారీగా పెరుగుతోంది. గత ఏడాది వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం.

### దివాలా పరిష్కార ప్రక్రియ వేగవంతం

కేబినెట్ భేటీలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. కంపెనీల నిర్వహణ, దివాలా పరిష్కార ప్రక్రియలను (IBC) మరింత వేగవంతం చేసేందుకు చట్ట సవరణలకు ఆమోదం తెలిపారు. దివాలా పరిష్కారానికి పట్టే సమయాన్ని తగ్గించడం ద్వారా వ్యాపార వాతావరణాన్ని మరింత సులభతరం (Ease of Doing Business) చేయడమే దీని లక్ష్యం. దీనికి సంబంధించిన సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ మార్పుల ద్వారా విదేశీ పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచవచ్చని కేంద్రం భావిస్తోంది.

# 2,3 తేదీల్లో టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్

### బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్, మార్చి 10 :** హైదరాబాద్‌లో జరగనున్న 13వ ఆసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ కు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కలసి విడుదల చేశారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో టెక్స్‌టైల్ రంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే సదస్సు ద్వారా దేశీయ-అంతర్జాతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా తెలంగాణలో టెక్స్‌టైల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లో లో నిర్వహించనుంది.మావేశంలో టెక్స్‌టైల్ రంగంలో సస్టైనబిలిటీ, సాంకేతికత, సరఫరా వ్యవస్థల అభివృద్ధి, గ్లోబల్ మార్కెట్ల అవకాశాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదనంగా, ఏప్రిల్ 4న వరంగల్‌లోని పరిశ్రమల సందర్శన కూడా నిర్వహించనున్నారు. సమావేశం ద్వారా తెలంగాణను టెక్స్‌టైల్, అపారెల్ మరియు ఫుట్‌వేర్ తయారీకి అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలియజేశారు.

# మూడేళ్లలో పంచాయతీలకు శాశ్వత భవనాలు!

మొదటి పేజీ తరువాయి

ద్వారానే జరగాలని, ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎకో మరియు టెంపుల్ టూరిజంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు.

### కేంద్ర నిధులపై పట్టు పట్టాలి: మంత్రి సీతక్క

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను



పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల పెండింగ్‌లో ఉన్న నిధుల కోసం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన వాటాను సాధించాలని పేర్కొన్నారు.

### జూన్ 2 నాటికి మహిళా శక్తి భవనాలు

రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న 'ఇందిరా మహిళా శక్తి భవనాలను' తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. 99 రోజుల ప్రణాళికలో పంచాయతీరాజ్ శాఖ అగ్రస్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వేసవిలో సాగు, తాగునీటి సమస్యలు రాకుండా వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!

- తెలంగాణను మేటి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం!
- పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం..
- ఆదాయ మార్గాలపై దృష్టి
- అధికారులపై మంత్రి జూపల్లి ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి 10 :** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ క్రాంతి వల్లూరి, ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా పర్యాటక బ్రాండింగ్, ప్రమోషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో పర్యాటకులు సులభంగా చేరుకునేలా తక్షణమే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఈ బోర్డులపై కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, విశిష్టతను కూడా క్లుప్తంగా వివరించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి, వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల్లో 'హంపి థియేటర్ల'ను నిర్మించి, మన భాష, సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పర్యాటక శాఖ బస్సుల నిర్వహణపై మంత్రి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్యాకేజీల రద్దు వల్ల ఆదాయం తగ్గిందన్న అధికారుల వివరణపై స్పందిస్తూ.. కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన బస్సులను నిరుపయోగంగా ఉంచడం వల్ల ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని మండిపడ్డారు. ఇతర రూట్లలో స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ఆదాయాన్ని పెంచాలని ఆదేశించారు. హరిత హోటళ్ల నిర్వహణ, ఫుడ్ కోర్టులు, వ్యూ పాయింట్ల వద్ద పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

### 84 ప్రాజెక్టుల పురోగతిపై నిఘా

ప్రభుత్వ, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కొనసాగుతున్న 84 పనుల పురోగతిని మంత్రి ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. టెండర్ల దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి, నిర్మాణాలు ప్రారంభించాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై రోజువారీ నివేదికలు తెప్పించుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న పర్యాటక స్థలాల్లో వెల్నెస్ సెంటర్లు, అమ్యూజ్‌మెంట్ పార్కులు వంటివి ఏర్పాటు చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని మంత్రి సూచించారు.

# భూ సర్వేలో 'రోవర్ల' విప్లవం

### బడ్జెట్ సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 10:** రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా మార్చి, రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన శాఖలకు సంబంధించిన నిధుల అవసరాలు మరియు భవిష్యత్ ప్రణాళికలను డిప్యూటీ సీఎంకు వివరించారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని, వచ్చే బడ్జెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ముఖ్యంగా 'నక్షా' (మ్యాప్) లేని 373



గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే చేపట్టబోతున్నామని, దీని కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. దీనివల్ల రైతులకు కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పుతుందని, పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో రణరంగం

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపాటు!
- ఐదుగురు ఇరాన్ కమాండర్ల హతం..
- బాలిస్టిక్ క్షిపణిని కూల్చిన సౌదీ
- అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్ ఘాటు ప్రకటన..
- యుద్ధం ఆగదన్న నెతన్యాహు



**బీరూట్/టెహ్రాన్, మార్చి 10:** పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అంతకంతకూ ఎగిసిపడుతున్నాయి. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) భీకర దాడులకు దిగింది. 'ఆపరేషన్ రోరింగ్ లయన్'లో భాగంగా బీరూట్‌లో జరిపిన మెరుపు దాడుల్లో ఐదుగురు సీనియర్ ఇరాన్ కమాండర్లను హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. హెజ్‌బొల్లాకు నిధులు చేరవేసే మాజిద్ హసినితో పాటు ఇంటెలిజెన్స్ విభాగం కమాండర్లను అంతం చేయడం ద్వారా ఆ సంస్థ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని స్పష్టం చేసింది.

### సౌదీపైకి క్షిపణి దాడి.. అడ్డుకున్న దళాలు

యుద్ధం గల్ఫ్ దేశాలకు కూడా పాకుతోంది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని సౌదీ దళాలు విజయవంతంగా కూల్చివేసాయి. రాజధాని రియాద్‌పైకి వచ్చిన రెండు డ్రోన్లను కూడా అడ్డుకున్నట్లు సౌదీ రక్షణ శాఖ వెల్లడించింది. ఇరాన్ దురాక్రమణ చర్యలు ప్రాంతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

### అమెరికా చర్చల ప్రతిపాదన తిరస్కరణ

వాషింగ్టన్‌తో దౌత్య చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి తేల్చి చెప్పారు. గతంలో చర్చలు జరుగుతున్న సమయంలోనే అమెరికా తమపై దాడులకు దిగిందని, ఆ చేదు అనుభవాల దృష్ట్యా ఇకపై చర్చలు తమ అజెండాలో లేవని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు సరఫరాలో అంతరాయానికి అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణే కారణమని ఆరోపించారు. హోర్ముజ్ జలసంధిని తాము మూసివేయలేదని, దాడుల భయంతోనే ట్యాంకర్లు రావడం లేదని ఆయన వివరించారు.

### ఇరాన్ విముక్తి ప్రజల చేతుల్లోనే: నెతన్యాహు

ఇరాన్ రాజకీయ భవిష్యత్తు పూర్తిగా ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెన్యామిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రజలపై రుద్దబడిన నిరంకుశ పాలనను అంతం చేయాలన్నదే తమ ఆకాంక్ష అని, అయితే అది ప్రజల పోరాటం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. తమ సైనిక చర్యల వల్ల ఇరాన్ పాలక వ్యవస్థ బలహీనపడిందని, యుద్ధం ఇక్కడితో ఆగదని.. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

### యుద్ధ ముగింపుపై భిన్న వాదనలు

మరోవైపు, యుద్ధం నాలుగైదు వారాల్లో ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ కొట్టిపారేసింది. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించే అధికారం తమ సాయుధ దళాలకే ఉందని ఐఆర్జీసీ (×=+జ) స్పష్టం చేసింది. ట్రంప్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి మోసపూరిత మాటలు చెబుతున్నారని ఆరోపించింది. అటు పుతిన్-ట్రంప్ మధ్య దౌత్య చర్చలు సాగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు తీవ్రతరం కావడం అంతర్జాతీయ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు

### ఉద్యమ ప్రస్తానంలో కీలక ఘట్టం : కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, మార్చి 10:** స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాడు ఉద్యమ ప్రస్థానం ఉవ్వెత్తున ఎగిసిందని, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన కీలక ఘట్టాల్లో మిలియన్ మార్చ్ ఒకటని ఆయన పేర్కొన్నారు. 2011 మార్చి 10న మిలియన్ మార్చ్ సందర్భంగా నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్‌లు, ఇనుపకంచెలు ఇవేవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. లక్షల గొంతుకలు తెలంగాణ రాష్ట్రం కోసం ట్యాంక్‌బండ్‌పై నినదించిన అద్భుత పోరాట రూపానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ అంటూ తన పోస్టును ముగించారు. ఈ పోస్టుకు మిలియన్ మార్చ్ నాటి కొన్ని ఫోటోలను షేర్ చేశారు. కింది పోస్టులో ఆ ఫొటోలను మీరూ చూడవచ్చు..





# యుద్ధంతో ధరల మోత

**గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన**

**ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం**

**న్యూఢిల్లీ, మార్చి 10:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్గి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

**త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది.. ట్రంప్ సంచలన ప్రకటన**



**వాషింగ్టన్, మార్చి 10:** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 9:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే పక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది. టికెట్ ధరలు సహేతుకంగా ఉండేలా విమాన ఛార్జీలను కూడా నిశితంగా పరిశీలిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ వెల్లడించింది.

# వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807

**లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి**



**న్యూఢిల్లీ,మార్చి 9:** దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి





**న్యూఢిల్లీ,మార్చి10:** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# బెంగాల్‌లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్**



**కోల్‌కతా, మార్చి 10:** పశ్చిమ బెంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, సజావుగా మరియు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే కేంద్ర ఎన్నికల సంఘం ప్రథమ ప్రాధాన్యమని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్కరి పేరును తొలగించలేదని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ఉన్నతాధికారులతో రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాల అనంతరం మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే విధులు నిర్వహించాల్సి ఉంటుందని సీఈసీ తేల్చి చెప్పారు. విధి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేదా పక్షపాత ధోరణిని సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు ఎలాంటి భయం లేదా ఒత్తిళ్లకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 80,000 పోలింగ్ స్టేషన్లలో పారదర్శకతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఇందులో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని, అవకతవకలను నిరోధించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను అమలు చేస్తామని వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా, పూర్తి పారదర్శకంగా జరిగిందని ఆయన వివరించారు. ఒకవైపు సమీక్షా సమావేశాలు జరుగుతుండగానే, సీఈసీ పర్యటనకు నిరసనల సెగ తగిలింది. మంగళవారం ఉదయం ఆయన దక్షిణేశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన సమయంలో కొందరు నిరసనకారులు నల్లజెండాలతో 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఓటర్ల తుది జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు తొలగించారని ఆరోపిస్తూ ఆదివారం రాత్రి విమానాశ్రయం వద్ద కూడా నిరసనలు వ్యక్తమయ్యాయి. అయితే, హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ లక్ష్యమని, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చి శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

**రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు**



**న్యూఢిల్లీ, మార్చి 9:** దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు ర్గి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవరసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్జీపీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని, అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిసున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

# గ్యాస్ సిలిండర్లకు కొరత

- హోటల్ పరిశ్రమకు గ్యాస్ అలభ్యత
- ఇప్పటికే మూతపడ్డ 20శాతం హోటళ్లు
- గ్యాస్ దొరకకపోతే మూసివేత తప్పదన్న యాజమాన్యాలు



**న్యూఢిల్లీ,మార్చి10:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఎల్పీజీ కొరత ఏర్పడింది. గ్యాస్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరను భారీగా పెంచేశాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో పాటు డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర పెరిగింది. డొమస్టిక్ సిలిండర్లపై 60 రూపాయలు.. కమర్షియల్ సిలిండర్లపై 115 రూపాయలు పెరిగింది. అంతేకాదు.. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఎల్పీజీ సరఫరా నిలిచిపోయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవటంతో బెంగళూరు, చెన్నై, ముంబైలలోని హోటళ్లు, రెస్టారెంట్లపై తీవ్ర ప్రభావం పడింది. ఈ నగరాల్లోని దాదాపు 20 శాతం హోటళ్లు మూతపడ్డాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. 'ది బెంగళూరు హోటల్స్ అసోసియేషన్' ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'గ్యాస్ సరఫరా నిలిచిపోవటంతో.. హోటల్స్ మూతపడనున్నాయి. భోజనం కోసం హోటల్స్‌పై ఆధారపడిన సాధారణ ప్రజలు, విద్యార్థులు, మెడికల్ ప్రొఫెషనల్స్ ఇబ్బందులు పడకతప్పదు. గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు మా హోటల్ ఇండస్ట్రీ ఇబ్బందులు పడక తప్పదు. ఈ విషయంలో కేంద్రం త్వరగా సరైన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొంది. చెన్నై హోటల్స్ అసోసియేషన్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో .. 'పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ సిలిండర్ల సప్లైని పూర్తిగా ఆపేశారు. స్టాక్ లేదని అంటున్నారు. దీని ఫలితంగా చాలా హోటళ్లు బలవంతంగా మూసేయాల్సి వస్తోంది' అని పేర్కొంది. 'ది నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'.. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై స్పందించింది. ఈ మేరకు సోమవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'రెస్టారెంట్ ఇండస్ట్రీకి కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ఎటువంటి నిషేధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సప్లయర్లు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయలేమని చేతులు ఎత్తేస్తున్నారు. ఇది రెస్టారెంట్ ఇండస్ట్రీపై, ఆహార సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది' అని రాసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది

నేటి సాక్షి

కరీంనగర్ | బుధవారం 11 మార్చి 2026




## సంపాదకీయం

# యువ రక్తం.. సరికొత్త చరిత్ర!

1983 జూన్ 25.. లార్డ్స్ మైదానంలో కపిల్ దేవ్ చేతిలో మెరిసిన ఆ తొలి ప్రపంచకప్ భారతీయుల గుండెల్లో ఒక బలమైన ఆశను నాటింది. ఆనాడు మొదలైన ఆ ప్రస్థానం, నేడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సాక్షిగా సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో మరోమారు విశ్వవిజేతగా నిలిచే వరకు అప్రతిహతంగా సాగుతోంది. గడిచిన నాలుగు దశాబ్దాలలో క్రికెట్ స్వరూపమే మారిపోయింది. టెస్టుల నుంచి వన్డేలకు, అక్కడి నుంచి 20 ఓవర్ల మెరుపుల వరకు నిబంధనలు మారాయి, వ్యూహాలు మారాయి. కానీ, ఎన్ని మార్పులు వచ్చినా భారత క్రికెట్ తన ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ రావడం అభినందనీయం.

### కొత్త నీరు.. నిరంతర ప్రవాహం

భారత క్రికెట్‌లో ఒక గొప్ప సంప్రదాయం ఉంది. ఇక్కడ ఒక తరం దిగ్గజాలు నిష్క్రమిస్తుంటే, వారి స్థానాన్ని భర్తీ చేసేందుకు అంతకంటే శక్తివంతమైన యువ రక్తం సిద్ధంగా ఉంటుంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, ద్రవిడ్ వంటి వారు ఒక పునాది వేస్తే.. ధోనీ, కోహ్లీ, రోహిత్ శర్మలు దానిపై ఒక సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఇప్పుడు ఆ వారసత్వాన్ని అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, ఇషాన్ కిషన్ వంటి యువ యోధులు భుజానికెత్తుకున్నారు. రోహిత్, విరాట్ వంటి సీనియర్లు లేని లోటును తెలియనీయకుండా, ఫైనల్లో న్యూజిలాండ్ వంటి పటిష్టమైన జట్టుపై 255 పరుగుల భారీ స్కోరు సాధించడం మన యువ బ్యాటర్ల తెగువకు, శిక్షణకు నిదర్శనం. ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా తన బౌలింగ్‌తో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తూ, ప్రస్తుత తరంలో తాను ప్రపంచ అత్యుత్తమ బౌలర్ అని మరోసారి నిరూపించుకున్నాడు.

**సంజూ శాంసన్:** ప్రతిభకు పట్టం.. క్రీడా స్ఫూర్తికి నిదర్శనం

ఈ ప్రపంచకప్ ప్రస్థానంలో మనం ప్రత్యేకంగా చర్చించుకోవాల్సింది సంజూ శాంసన్ గురించి. ఎన్నోసార్లు జట్టు ఎంపికలో వివక్షకు, రాజకీయాలకు గురైనా, తన ప్రతిభనే నమ్ముకుని పోరాడిన వ్యక్తి సంజూ. అతని ఆటతీరులో ధోనీలాంటి ప్రశాంతత, కోహ్లీలాంటి దూకుడు, రోహిత్ లాంటి సాంకేతిక నైపుణ్యం కనిపిస్తాయి. అయితే, మైదానంలో అతని బ్యాటింగ్ కంటే, అతని వ్యక్తిత్వమే భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. సెమీఫైనల్‌లో సెంచరీ మిస్ అయినప్పటికీ, ప్రత్యర్థి జట్టులో ఒంటరి పోరాటం చేసిన ఇంగ్లాండ్ యువ కిశోరం బెథెల్‌ను 'నిజమైన హీరో' అని కొనియాడుతూ, తనకు వచ్చిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అతనికి అందించడం క్రీడా చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టం. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదని చాటిచెప్పిన సంజూ, నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత.

### ప్రతి ఇంట్లో ఒక క్రికెటర్.. శిక్షణే శిఖరం

క్రికెట్ ఇప్పుడు కేవలం ఒక క్రీడ కాదు, అదొక భావోద్వేగం. జాతీయ జట్టులో చోటు దక్కేది కేవలం 11 మందికే అని తెలిసినా, దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువకులు శిక్షణ పొందుతున్నారు. అటు మహిళా క్రికెట్ అయినా, ఇటు పురుషుల క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ పక్కా ప్రణాళికతో శిక్షణకు దిగుతున్నారు. దేశంలోని ప్రతి సందులోనూ వెలిసిన క్రికెట్ కోచింగ్ సెంటర్లు, ప్రతి ఇంట్లో బ్యాట్ పట్టుకుని మైదానానికి పరుగెత్తే చిన్నారి.. భారత క్రికెట్ భవిష్యత్తుకు భరోసానిస్తున్నాయి. జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నా లేకున్నా, క్రికెట్‌ను ప్రేమిస్తూ దాన్ని బతికించే ఈ యువ రక్తమే టీమిండియా అసలు సిసలు బలం.

### గౌతమ్ గంభీర్ వ్యూహం - సూర్యకుమార్ నాయకత్వం

ఈ చారిత్రాత్మక విజయంలో ఆటగాళ్ల పట్టుదలతో పాటు, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర వెలకట్టలేనిది. జట్టులో క్రమశిక్షణను, గెలుపుపై ఆశను నింపడంలో ఆయన విజయవంతమయ్యారు. అలాగే సూర్యకుమార్ యాదవ్ ఒక సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించి, తన పేరును దిగ్గజ సారథులైన కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మల సరసన నిలబెట్టుకున్నాడు. అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేస్తూ, ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదనే సెంటిమెంట్‌ను పటాపంచలు చేస్తూ సాధించిన ఈ విజయం చిరస్మరణీయం.

**భారత క్రికెట్ జట్టు కేవలం మ్యాచ్‌లను గెలవడం లేదు, చరిత్రను తిరగరాస్తోంది. రాజకీయాలు పక్కన పెట్టి, కేవలం ప్రతిభకు మాత్రమే పెద్దపీట వేసినప్పుడు ఫలితాలు ఎలా ఉంటాయో ఈ ప్రపంచకప్ విజయం నిరూపించింది. సమైక్య స్ఫూర్తితో, యువ రక్తం ఉరకలేస్తూ ఆడితే భవిష్యత్తులో భారత ఆధిపత్యానికి తిరుగుండదు. ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన టీమిండియాకు యావత్ భారతావని గర్వంతో సెల్యూట్ చేస్తోంది.**



# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ.8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్లు
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది. ముధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ÷శవ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్, సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

# దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

- గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం
- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే ఎస్మా ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ భేటీ
- పెట్రో నిల్వలు, సరఫరాలపై సమీక్ష



**న్యూఢిల్లీ, మార్చి 10:** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

- పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం
- సుప్రీం కోర్టుకు ఎన్సీఈఆర్టీ బహిరంగ క్షమాపణలు




**న్యూఢిల్లీ, మార్చి 10:** 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్సీఈఆర్టీని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్సీఈఆర్టీ కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్సీఈఆర్టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్సీఈఆర్టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

# 13న పిఎం కిసాన్ నిధులు విడుదల

### అసోం వేదికగా ప్రధాని పంపిణీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.



# బాధ్యతల 'బరువు' వెనుక మతలబేంటో

- ఒక్కరికే నాలుగు బాధ్యతలూ
- రెండు మండలాల పరిపాలన ఎలా..?
- జగిత్యాల అర్బన్ ఎంపిడికు అదనంగా బుగ్గారం ఎంపివో, ఇంఛార్జి ఎంపిడివో బాధ్యతలు
- 20 కిలోమీటర్ల దూరంలోని రెండు మండలాలకు ఒకే అధికారిణి
- 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలుపై ప్రశ్నలు



**నేటి సాక్షి - జగిత్యాల,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పరిపాలన మరోసారి చర్చనీయాంశమైంది. ఇప్పటికే జగిత్యాల అర్బన్‌లో ఎంపివోగా పనిచేస్తూ అక్కడే ఇంఛార్జి ఎంపిడివోగా బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిణి వాసవికి అదనంగా బుగ్గారం మండలంలో ఎంపివో, ఇంఛార్జి ఎంపిడివో బాధ్యతలు అప్పగించడం వివాదానికి దారి తీసింది. ఒక్కరికే నాలుగు కీలక పదవులు కట్టబెట్టడంతో పరిపాలన ఎలా సాగుతుందోనని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుమారు గత 40 రోజులుగా ఇంఛార్జి ఎంపివోగా కొనసాగుతున్న వాసవికి మంగళవారం అదనంగా బుగ్గారం ఇంఛార్జి ఎంపిడివో బాధ్యతలు కూడా అప్పగించారు. ఇప్పటికే ఆమె జగిత్యాల అర్బన్ ఎంపివోగా పనిచేస్తూ, అక్కడే ఇంఛార్జి ఎంపిడివోగా కొనసాగుతున్నారు. దీంతో మొత్తం నాలుగు కీలక బాధ్యతలు ఒకే అధికారిణికి అప్పగించడం జిల్లా వ్యాప్తంగా చర్చకు దారితీసింది. సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న రెండు వేర్వేరు మండలాలకు చెందిన కీలక పరిపాలనా బాధ్యతలను ఒకే అధికారిణికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించిన పనులు అధికంగా ఉండే సమయంలో ఇలాంటి అదనపు బాధ్యతలు ఇవ్వడం వల్ల పరిపాలనలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో బుగ్గారం మండలంలో పని చేసిన కొందరు అధికారులు పదవీ విరమణ పొందిన తరువాత, మరికొందరు బదిలీపై వెళ్లినప్పటికీ వారి కాలంలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ వ్యవహారాలపై రాష్ట్ర స్థాయి పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయాల్లో, సెక్రటేరియట్‌లో మండల అధికారులపై, జిల్లా ఉన్నతాధికారులపై పలు ఫిర్యాదులు నమోదయ్యాయి. కొన్ని అంశాలపై సమాచార హక్కు కమిషన్, న్యాయస్థానాల్లో కూడా కేసులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే జగిత్యాల అర్బన్ ఎంపివోగా, అక్కడే ఇంఛార్జి ఎంపిడివోగా కొనసాగుతున్న వాసవికి అదనంగా బుగ్గారం ఎంపివోగా, ఇంఛార్జి ఎంపిడివోగా మరో రెండు బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని జిల్లా ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది కూడా ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల చేతివాటం కోసమే ఈ అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో పూర్తి స్థాయి అధికారులను నియమించకుండా ఇంఛార్జిలతోనే పరిపాలన కొనసాగించడం సరైనది కాదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం బుగ్గారం ఎంపిడివోగా ఉన్న సుమంత్ శిక్షణ కార్యక్రమానికి వెళ్లడంతో ఆ బాధ్యతను కూడా వాసవికే అప్పగించారు. ఇటీవల గ్రామ పంచాయతీలకు కొంత మేర నిధులు విడుదలైన నేపథ్యంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి బాధ్యతలు అధికారులపై ఉన్నాయి. అయితే ఒకే అధికారిణి నాలుగు బాధ్యతలు నిర్వహిస్తున్న పరిస్థితిలో ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా ఉన్నవారికే జిల్లాలో రెండు, మూడు, నాలుగు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారేమో అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిధుల కొరత కారణంగా శానిటేషన్ సక్రమంగా లేదని, అధిక దోమల సమస్యతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు కూడా సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా జోక్యం చేసుకుని బుగ్గారం మండల పరిపాలనపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. మండలానికి పూర్తి స్థాయి ఎంపివో, ఎంపిడివోలను శాశ్వతంగా నియమించి ప్రజా సంక్షేమ పథకాల అమలు, శానిటేషన్, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాలని యావత్ మండల ప్రజలు మంత్రి వద్ద విజ్ఞప్తి చేస్తున్నారు.

# యువకుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు 8 ఏళ్ల జైలు



- జగిత్యాల ప్రధాన సెషన్స్ కోర్టు సంచలన తీర్పు
- లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన యజమానికి రూ.20 వేల జరిమానా
- మల్లాపూర్ రోడ్డు ప్రమాద కేసులో శాస్త్రీయ ఆధారాలతో నిరూపణ

**నేటి సాక్షి - మల్లాపూర్,( రాధారపు నర్సయ్య ):** మద్యం మత్తులో వాహనం నడిపి అమాయకుడి ప్రాణం తీసిన ఘటనలో జగిత్యాల జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తికి 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడమే కాకుండా, లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన యజమానికి కూడా భారీ జరిమానా విధిస్తూ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద కేసులో జగిత్యాల జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి సి. రత్న పద్మావతి మంగళవారం కీలక తీర్పు వెలువరించారు. మద్యం సేవించి బైక్ నడిపి యువకుడి మృతికి కారణమైన వ్యక్తికి ఎనిమిది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. అలాగే లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చిన యజమానికి రూ.20 వేల జరిమానా విధించారు. 2022 ఆగస్టు 9న మెట్‌పల్లి మండలం వేంపెట్ గ్రామానికి చెందిన మారంపెల్లి నవీన్ కుమార్ అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి తన బంధువు మారంపెల్లి అంజయ్యకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను తీసుకుని బయలుదేరాడు. నవీన్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేకపోయినా మద్యం మత్తులో అతివేగంగా బైక్ నడుపుకుంటూ యూసుఫ్ నగర్ వైపు వెళ్లాడు. యూసుఫ్ నగర్ క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుండంపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సాగర్ (22) అక్కడికక్కడే మృతి చెందగా, అతని తల్లి లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి శివరాత్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను దర్యాప్తు చేశారు. నిందితుడు నవీన్ కుమార్ నుంచి రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల్లో అతడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పాటు, లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చినందుకు యజమాని అంజయ్యపై కూడా అభియోగాలు మోపి చార్జ్ షీట్ దాఖలు చేశారు.సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు ప్రధాన నిందితుడు నవీన్ కుమార్‌కు 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. అలాగే వాహన యజమాని అంజయ్యకు రూ.20,000 జరిమానా విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన సి.ఐ. ఎల్. శ్రీను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్. రామకృష్ణారావు, లైజన్ ఆఫీసర్ ఎం. కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్ కుమార్‌లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ తీర్పు సమాజానికి ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుందని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు పోవడమే కాకుండా నిందితులు దీర్ఘకాలం జైలుశిక్షను ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అలాగే లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనాలు ఇవ్వకూడదని వాహన యజమానులకు సూచిస్తున్నారు.

# హస్నాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి షాక్

- కాంగ్రెస్ పార్టీని విడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన 6వార్డ్ మెంబర్.మొటపోతుల సరిత శ్రీనివాస్
- కండవ కప్పి ఆహ్వానించిన.మాజీ ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డి

**నేటిసాక్షి న్యూస్,తిరుమలాయపాలెం,(మెట్టు రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఈ ఏడాది జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి 6వ వార్డుమెంబర్ గా గెలిచిన మోటపోతల సరిత శ్రీనివాస్ దంపతులు. బిఆర్ఎస్ పార్టీలో చేరారు హైద్రాబాద్ లో ఉన్న పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి స్వగృహంలో మంగళవారం ఆయన సమక్షంలో కార్ ఎక్కడం జరిగింది వారి దంపతులకి కంధాల ఉపేందర్ రెడ్డి కండవు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాటపోతుల శ్రీనివాస్. దంపతులు మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నాం అని కొన్నీ అనువార్వ కారణాల వలన ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని. గత బి.ఆర్.స్.పార్టీ పదేళ్ల పరిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను. కందాల ఉపేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను యాదిలో పెట్టుకొని. తిరిగి బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది అని ఇక నుండి బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు అనుసరిస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని వారు తెలిపారు. సందర్భంగా కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో ఇల్లు లేనివారికి డబల్ బెడ్రూం ఇల్లు ఇస్తే ఇపుడు ఉన్న ప్రభుత్వం. పేద ప్రజల ఇల్లులను కూల్చివేస్తున్నారు అని. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న భూ దంతాలు అరాచకాలు ప్రజలు చూస్తున్నారు అని తెలిపారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని . బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి టిఆర్ఎస్ పార్టీ అండగ వుంటుందని తెలిపారు. పార్టీలో చేరిన దంపతులకు ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొవ్వూరు సత్తిరెడ్డి , సంకీర్తన రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ సెక్రటరీ పల్లి వినోద్, మూడో వార్డ్ మెంబర్ మాగి వెంకన్న , గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సెక్రటరీ, కాశీ మళ్ళీ మహేందర్ , పల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు





## 2కె రన్ సక్సెస్....




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం 2కె రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పాల్గొని, పట్టణంలోని రాజీవ్ చౌక్ నుండి ఫ్లైఓవర్ వరకు 2కె రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్స్, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలను ఆవిష్కరించాలి

### బీఆర్ఎస్ దళిత సంఘాల నాయకుల డిమాండ్..



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించి, ఘనంగా ఆవిష్కరించాలని బీఆర్ఎస్ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండున్నరేళ్లుగా విగ్రహాలను ప్రారంభించడం లేదుని, మహనీయుల మీద చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రసమయి సజ్జనార్ ను బూతులు తిట్టాడు అని ఆరోపిస్తూ మాట్లాడుతున్నారనీ, ఆర్టీసీని సజ్జనార్ వీడి ఆరునెలలు అవుతున్నా ఎందుకు ఇంకా జాప్యం చేస్తున్నారని చెప్పారు. సజ్జనార్ తో రసమయి మాట్లాడినప్పుడు మీడియాతో పాటు స్థానిక నేతలు కూడా ఆయన పక్కనే ఉన్నారన్నారనీ, ఇప్పటికే చాలాసార్లు ఎమ్మెల్యే కవ్వంపల్లికి విన్నవించామనీ, అయినా ఆయన స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రసమయి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వాటిని నెలకొల్పారనే సాకుతో వాటిని ప్రారంభించడం లేదనీ, ఇప్పటికైనా ఐకమత్యంతో ముందుకువచ్చి వాటిని ప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు బోయిని కొమురయ్య, వంతడుపుల సంపత్, సంగుపట్ల మల్లేశం, వడ్లూరి శంకర్, పాశం అశోక్ రెడ్డి, బోయిన తిరుపతి, ఖమ్మం కృష్ణ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి.

### కాంగ్రెస్ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ :** దేశంలో మహిళా విద్య కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. మంగళవారం కొమురం భీం –ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ మాలీ సంఘం.జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు జిల్లా అధ్యక్షుడు గుర్నులే మెంగాజీ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అజ్మీరా.శ్యామ్ నాయక్ వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని, సమాజంలో కుల వివక్ష లేని, సమానత్వం గల సమాజం కోసం ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఆమె ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు కవాడే దత్తు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్,మాలీ సంఘం నాయకులు సెండే.సోమేశ్వర్,హనుమంతు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

### సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా.కలెక్టరేట్లో ఈ రోజు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ కె.హరిత మరియు సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరిష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగమించాలని, రోదసి యాత్రలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని, రాబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డేవిడ్, డీడబ్ల్యూఓ భాస్కర్, మార్కెట్ కమిటి చైర్మన్ మంగ మరియు మహిళామణులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
బుధవారం
11 మార్చి 2026

# బుగ్గారం వాసికి "కళా రత్న నేషనల్ అవార్డ్"

### ఈనెల 15న తిరుపతిలో అవార్డ్ అందుకోనున్న "నక్క పోచ రాజయ్య"



**బుగ్గారం, జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త నక్క పోచ రాజయ్య అలియాస్ నక్క రాజు "కళా రత్న నేషనల్ అవార్డ్" కు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జారీ చేసిన ఇట్టి అవార్డ్ ఎంపిక పత్రం ను అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడు చుక్క గంగారెడ్డి మంగళ వారం నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) కు అందజేశారు. ఈనెల 15 ఆదివారం ఉదయం తిరుపతిలో జరుగనున్న బహుజన సాహిత్య అకాడమీ 18వ జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ (అవార్డుల ప్రధానోత్సవ సభ)లో ఇట్టి అవార్డ్ ను అందజేయనున్నట్లు జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అట్టి ఎంపిక పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే ఆధ్యాత్మిక ఉద్యమ కళాకారుడిగా పేరు ప్రఖ్యాతులు పొంది, విద్యారత్న జాతీయ అవార్డ్, నంది అవార్డులతో పాటు డాక్టరేట్ కూడా సాధించిన నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) నేడు "కళారత్న నేషనల్ అవార్డ్" కు కూడా ఎంపిక కావడం పట్ల బుగ్గారం మండల ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు నక్క పోచ రాజయ్య ( నక్క రాజు) ను అభినందిస్తున్నారు.

# విద్యార్థుల వనభోజనాలు



**నేటి సాక్షి-మేడిపల్లి:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోవిందారంనకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు గ్రామ శివారులోని మామిడి తోటలోకి వనభోజనాలకు వెళ్లారు. ఆటలు పాటలతో బాగా సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీయాల మధుసూదన్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటరమణ, సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య, ఏఏపీసి చైర్మన్ శ్రీమతి పేటలావణ్య నారాయణ, ఉప సర్పంచ్ బింగి స్వామి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహణ



**నేటి సాక్షి, ఎండపల్లి:** భారత తొలి మహిళా గురువు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎండపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. వివిధ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. మహిళలు విద్యలో ముందుకు రావడానికి ఆమె చేసిన కృషి నేటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మణ్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు చందు, దాసరి కొమురయ్య, వార్డు సభ్యులు చెన్న సత్తయ్య, బొంగని నరేష్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బురగడ్డ శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు బైకని రవీందర్, దొనబండ శంకర్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, స్వామి, మంతెన అరుణ్, లచ్చయ్య, బొంగని తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్, గంగాధరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండను సందర్శించిన దేవాదాయ సంయుక్త కమిషనర్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ తిరుపతి చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించారు, శక్తి క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన తనిఖీ చేశారు ,కొండ కింద వసతి గృహ నిర్మాణము పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారు స్వాధీన పరిచిన కమ్యూనిటీ భవనము మెట్ల మార్గంలో భక్తులకు నీడకు రూఫ్ టాప్ నిర్మాణం పనులు కొండపైన మరుగుదొడ్ల నిర్మాణము మొదలుకు పనులను పరిశీలించారు అదేవిధంగా సిసి కెమెరాలు పరిశీలించి దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ ఏకాంబరముకు పలు సూచనలు ఇచ్చారు, అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు ,ఈ కార్యక్రమంలో డి ఈ జనార్ధన్ ఏ ఈ ఆనంద్ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

# తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రిన్సిపల్

### ప్రమాదం జరిగితే మాకు సంబంధంలేదు

### మీ పిల్లలు మీ బాధ్యతే అంటున్న ప్రిన్సిపాల్ శ్రీకాంత్



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా:** చెన్నూరు పట్టణంలోని మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన సంక్షేమ గురుకుల పాఠశాల లో గత కొద్దిరోజుల క్రితం ఒక బాలుడు తప్పిపోవడంతో ప్రిన్సిపల్ తమను బెదిరిస్తున్నాడని తల్లిదండ్రుల ఆవేదన వ్యకం చేస్తున్నారు ప్రధాన రహదారి కి ఆనుకొని కాంపౌండ్ వాల్, గ్రౌండ్, మూడంతస్థూల భవనానికి గ్రిల్స్ గాని ఎలాంటి వసతులు లేని అద్దె భవనంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలలో పిల్లలు తరచు బయటకు వెళ్తూ వస్తూ ఉంటారు హాస్టల్ ఇరుపక్కల కిరాణా షాపులు, వైన్ షాపు, ఉన్నందున రద్దీ ఎక్కువ ఉంటుంది కావున ప్రమాదం జరిగే అవకాశం కూడా ఎక్కువే ఉన్నాయి బ్రాండి షాప్ పక్కన ఉన్నందున పిల్లలు ఏదైనా సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే మాకు సంబంధం లేదంటూ ఆలాగే రోడ్ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదున లెటర్ రాసి నోటీస్ బోర్డ్ పై అంటించిన ప్రిన్సిపల్‌ని నీలాదీసిన పిల్లలతల్లి దండ్రులు గురుకుల పాఠశాలకు ఎలాంటి సదుపాయాలు లేవు కాబట్టి మీ పిల్లలను పాఠశాలకు పంపించాలంటే మీ పిల్లలకు ఏమి జరిగినా గురుకుల పాఠశాల యాజమాన్యానికి ఏలాంటి సంబంధం లేదని లెటర్ రాసి ఇవ్వాలంటూ హుక్కుమ్ జారీ చేసిన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్. లెటర్ రాసి ఇవ్వకపోతే మీ పిల్లల్ని మీరే ఇంటికి తీసుకెళ్లాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు.

# కల్వకోటలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి-మేడిపల్లి :**మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో మంగళవారం రోజున ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా గ్రామస్తులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల్ల రమేష్, ఉప సర్పంచ్ అదే రవితేజ, వార్డు సభ్యులు, యువకులు పానుగంటి రాజ్ కుమార్, బొడ్డు నరేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపాల గ్రామంలో వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు..



**నేటి సాక్షి, మునగాల (పాముల రాఘవేందర్):** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మునగాల మండలం రేపాల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పలు కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో మంచినీటి సౌకర్యాలను మెరుగుపరచడం, మురికి కాలువలను శుభ్రపరచడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే గ్రామంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు సౌకర్యంగా ప్రయాణించేలా మార్గాలను అభివృద్ధి చేస్తున్నారు. ఇంకా గ్రామంలో రాత్రి సమయంలో ప్రజలకు సౌకర్యంగా ఉండేలా వీధి లైట్ల ఏర్పాటు చేపట్టారు. గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు కూడా అమలు చేస్తూ రేపాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగంగా చేపడుతున్న సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ పనితీరును గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్న సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ...
- మంచినీటి సౌకర్యాల మెరుగుదల
- మురికి కాలువల శుభ్రత పనులు
- వీధులు పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు
- ప్రయాణికులకు సౌకర్యవంతమైన మార్గాల ఏర్పాటు
- వీధి లైట్ల ఏర్పాటు ద్వారా రాత్రి భద్రత
- గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

# పాములపాడులో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి

- ఘనంగా నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు




**నేటి సాక్షి పాములపాడు:** మండల కేంద్రమైన పాములపాడులోని, సేవా భారతి (వైఆర్‌డిఎస్) కార్యాలయం దగ్గర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్. ముర్తుజా అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. షేక్షాఅలీ, సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు, వైయస్సార్ సిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ బాష, బీసీ సంఘం మండల నాయకుడు జి.సాయి కృష్ణ, తదితర ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిబా పూలే సతీమణే "సావిత్రిబాయి పూలే" కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్ధాంగి ఆమె అని అన్నారు. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయన్నారు. సావిత్రీబాయి పూలే 1931 సంవత్సరం జనవరి-10వ తేదిన మహారాష్ట్రలోని, సతారాజిల్లా, నాయగాంవ్ గ్రామంలో జన్మించారు. తొమ్మిదివ యేటనే తమ కుటుంబ సంప్రదాయం ప్రకారం 12 ఏళ్ళ జ్యోతిభాపూలేను ఆమె వివాహం చేసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలలో కేవలం బ్రాహ్మణ పిల్లలకే పరిమితమైన రోజుల్లో.. జ్యోతిభాపూలే నిమ్నజాతుల పిల్లల కోసం పాఠశాలలు స్థాపించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సావిత్రిబాయి మహిళల కోసం ఒక ప్రత్యేక పాఠశాలను స్థాపించారన్నారు. ఆ విధంగా ఆమె భారతదేశంలో స్థాపించబడిన మొదటి మహిళా పాఠశాలకి అధ్యాపకురాలిగా చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. కులాలకతీతంగా దేశంలో అనాథపిల్లల పట్ల అందరూ అక్కర చూపాలనే భావనను ప్రచారం.. తాము సైతం చనిపోయిన ఓ బ్రాహ్మణ యువతి కుమారుడిని దత్తత తీసుకున్నారన్నారు. 1890 నవంబరు-28వ తేదిన జ్యోతిభాపూలే మరణించిన సమయంలో.. తన భర్తకు తానే స్వయంగా చితిపెట్టి మరో విప్లవానికి తెరలేపారన్నారు. సావిత్రిబాయి పూలే అలాగే ఆమె భర్త చనిపోయాక తన బొట్టు తీయలేదనీ, అలాగే శిరోముండనం చేయించుకోలేదనీ అన్నారు. దళిత, ఆదివాసీ, గిరిజన, మైనారిటీ కులాల మహిళల ఐక్యతకోసం పాటుబడిన సావిత్రిబాయి తన పాఠశాలల్లో అన్ని మతాలకూ చోటు కల్పించేవారు. ఆమె పాఠశాల ద్వారే ఫాతిమాషేక్ అనే యువతి తొలి ముస్లిం మహిళా అధ్యాపకురాలుగా చరిత్రకెక్కడం గమనార్హం అని అన్నారు

1897లో పూణె నగరంలో ప్లేగు వ్యాధి ప్రబలిపోవడంతో కొన్నివేలమంది ప్రజలు చనిపోవడం జరిగిందన్నారు. ఆ సమయంలో దళితవాడల్లో రోగగ్రస్తులకు సేవ చేయడానికి నిశ్చయించుకున్నారు. సావిత్రిబాయి గ్రామాలకు తక్షణం వైద్యసహాయం అందించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు వైద్యసహాయం అందేలా చూశారు. అయితే అదే ప్లేగు వ్యాధి ఆమెకి సోకి మార్చి 10, 1897న పరమపదించడం విషాదకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మందారం లక్ష్మీదేవి, సయ్యద్ రసూల్, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జూపాడు బంగ్లా మండల ఎంపీపీగా మిద్దె నీలమ్మ





- ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నేటి సాక్షి 09 మార్చి జూపాడుబంగ్లా :** జూపాడుబంగ్లా మండల లోని నూతన ఎంపీపీ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం జూపాడుబంగ్లా మండల ఎంపిడిఓ గోపీకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వారికి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూటమి ప్రభుత్వం చేపడుతున్న మండల అభివృద్ధి పనులకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో: నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ గుండెడ్జి మోహన్ రెడ్డి, కెసి కెనాల్ చైర్మన్ కట్ట పరమేశ్వర్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, మందడి వెంకటరమణ రెడ్డి, చల్ల శివరామిరెడ్డి, ఎన్ అబ్దుల్ రావుఫ్ యూనిట్ ఇన్చార్జ్, బంగ్లా సుధాకర్, జంగాల పెద్దన్న, వేణుగోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్ తర్తుర్ రమణారెడ్డి, తుడిచర్ల సత్యం, తుడిచెర్ల రాముడు, జి నాగిరెడ్డి లింగాపురం, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డి, మరియు ఎంపీటీసీలు, వెంకట రవణమ్మ, డి నాగమణి, మోతే వెంకటమ్మ, సంటిగారి కృపాకర్, గుండ్రెడ్డి సుజాత, కురువ సుజాత మరియు మండల నాయకులు డి నాగరాజరావు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.



# ట్రోఫీతో హనుమాన్ ఆలయానికి..

## టీఎంసీ ఎంపీ ప్రశ్నలు..

## ఇషాన్ కిషన్ సమాధానం వైరల్

**పాట్నా:** టీ వ20 వరల్డ్ కప్ లో భారత్ విజయదుంధుభి మోగించి టైటిల్ ను కైవసం చేసుకున్నది. ఆ తర్వాత హనుమాన్ ఆలయానికి వెళ్లారు. దీంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ మంగళవారం పాట్నా చేరుకున్న ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ క్రమంలో వివాదాస్పద ప్రశ్నకు టీం ఇండియా వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ ప్రశాంతంగా సమాధానమిచ్చాడు. మీడియాతో జరిగిన సంభాషణలో, ప్రపంచ కప్ ట్రోఫీని ఆలయానికి తీసుకెళ్లాలనే నిర్ణయంపై మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ చేసిన వ్యాఖ్య గురించి ఒక జర్నలిస్ట్ ఇషాన్ ను అడిగాడు. కిషన్ సమాధానం సోషల్ మీడియాలో, అభిమానులలో చర్చకు దారితీసింది. అయితే, ఇషాన్ కిషన్ వివాదంలోకి లాగబడకుండా తప్పించుకున్నాడు. ప్రశాంతంగా స్పందించి సంభాషణ దృష్టిని టీం ఇండియా చారిత్రాత్మక విజయంపైకి మళ్లించాడు. “నేను ఇంత అద్భుతమైన ప్రపంచ కప్ గెలిచి ఇప్పుడే తిరిగి వచ్చాను, కాబట్టి మీరు మంచి ప్రశ్నలు అడగాలి. కీర్తి ఆజాద్ చెప్పిన దాని గురించి నేను ఏమి చెప్పగలను? నేను ఎలా భావిస్తున్నానో, నేను ఎంత ఆనందించానో మీరు అడగాలి” అని ఇషాన్ కిషన్ అన్నారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, క్రికెట్ నిర్వాహకుడు జై షా ట్రోఫీతో అహ్మదాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించడంతో వివాదం ప్రారంభమైంది. ఆదివారం ఫైనల్ గెలిచిన తర్వాత, టీం ఇండియా ట్రోఫీతో స్టేడియం సమీపంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించింది. ఆటగాళ్లు ఆలయానికి చేరుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీం ఇండియా ప్రవర్తనను ప్రశ్నిస్తూ, టీఎంసీ ఎంపీ, మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ సోషల్ మీడియాలో ప్రపంచ కప్ మొత్తం దేశానికి విజయం అని పేర్కొన్నారు. మతంతో సంబంధం లేకుండా 1.4 బిలియన్ల భారతీయులకు ఇది గర్వకారణమని, ఈ క్రీడ మొత్తం దేశానికే ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన పోస్టులో రాసుకొచ్చారు. టీం ఇండియా చర్యను సిగ్గుచేటుగా అభివర్ణిస్తూ, జై షా, సూర్యకుమార్ యాదవ్‌లపై కూడా ప్రశ్నలు లేవనెత్తాడు.




- సొంతగడ్డపై ముచ్చటగా మూడోసారి టీ20 ప్రపంచకప్ కైవసం
- ఫైనల్లో కివీస్‌ను చిత్తు చేసిన సూర్య సేన.. సరికొత్త రికార్డుల వేట

**అహ్మదాబాద్:** ప్రపంచ క్రికెట్ సామ్రాజ్యంలో టీమిండియా తన అప్రతిహత ఆధిపత్యాన్ని చాటుకుంది. నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన హై–వోల్టేజ్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించి, వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది. తద్వారా మూడుసార్లు (2007, 2024, 2026) ఈ పొట్టి ఫార్మాట్‌లో విశ్వవిజేతగా నిలిచిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.

### రికార్డుల మోత.. పరుగుల వరద

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే ఇది అత్యధిక స్కోరు కావడం విశేషం. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ పవర్ ప్లేలో కేవలం 6 ఓవర్లలోనే 92 పరుగులు పిండుకుని ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించారు. అనంతరం 256 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్.. భారత బౌలర్ల ధాటికి 159 పరుగులకే కుప్పకూలింది. బుమ్రా 4 వికెట్లతో చెలరేగగా, అక్షర్ పటేల్ 3 వికెట్లతో కివీస్ వెన్నెముక విరిచాడు.

### కపిల్ నుంచి సూర్య వరకు.. సువర్ణాధ్యాయం

1983లో కపిల్ దేవ్ సారథ్యంలో మొదలైన ఈ విజయ ప్రస్థానం, ధోనీ, రోహిత్ శర్మలను దాటుకుంటూ నేడు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో శిఖరాగ్రానికి



చేరింది. కేవలం పురుషుల జట్టే కాకుండా, గతేడాది మహిళల వన్డే ప్రపంచకప్‌ను హర్మన్ ప్రీత్ సేన గెలుచుకోవడం భారత క్రికెట్‌లో నవశకానికి నాంది పలికింది. నేడు దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, దాదాపు 100 కోట్ల మందిని ఏకం చేసే ఒక భావోద్వేగంగా మారింది.

### కాసుల వర్షం.. మార్కెట్ రారాజు

భారతదేశంలో క్రీడా వ్యాపారంలో 87 శాతం వాటాతో క్రికెట్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఐపీఎల్ రాకతో క్రికెట్ స్వరూపమే మారిపోయింది. ప్రస్తుతం ఒక్కో ఐపీఎల్ మ్యాచ్ ద్వారా వచ్చే ప్రకటనల ఆదాయం వేల కోట్లకు చేరింది. ప్రపంచంలోనే ధనిక బోర్డుగా బీసీసీఐ ఎదుగుతుంటే, దానికి భారత అభిమానుల క్రేజ్ మరియు అద్భుతమైన మార్కెటింగ్ వ్యూహాలే ప్రధాన కారణం. టీమిండియా మ్యాచ్ ఉందంటే చాలు.. టీవీ రేటింగ్‌లు, టికెట్ అమ్మకాలు రికార్డులను తిరగరాయాల్సిందే.

**టెస్టుల నుంచి టీ20ల వరకు అన్ని ఫార్మాట్లలోనూ భారత్ నేడు అజేయశక్తిగా ఎదిగింది. ముప్పై ఏళ్ల క్రితం విదేశీ పిచ్‌లపై తడబడిన జట్టు, నేడు ఏ దేశంలోనైనా జయభేరి మోగించగలమనే నమ్మకాన్ని కలిగించింది. అహ్మదాబాద్‌లో వెలిగిన ఈ విజయదీపం భవిష్యత్తులో మరెన్నో ట్రోఫీలకు బాటలు వేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.**

# సంజుపై అశ్విన్ ‘కోపం’!

## మూడు సెంచరీలు మిస్ చేసినందుకు సీనియర్ స్పిన్నర్ ఆవేదన

## జట్టు ప్రయోజనాల కోసమే ఆడే అన్-సెల్ఫిష్ ప్లేయర్: ఆర్. అశ్విన్



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు అద్భుత విజయం సాధించడంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శామ్సన్ వెన్నెముకగా నిలిచారు. టోర్నీ ఆరంభ మ్యాచ్‌ల్లో బెంచ్‌కే పరిమితమైనా, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఎంట్రీ ఇచ్చి సంచలన ఇన్నింగ్స్‌లతో భారత్‌ను ఛాంపియన్‌గా నిలబెట్టారు. అయితే, ఈ వరల్డ్ కప్ హీరోపై సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంజు ఆటతీరును ప్రశంసిస్తూనే, ఒక అభిమానిగా తన అసంతృప్తిని బయటపెట్టిన అశ్విన్, ఒక క్రికెటర్‌గా సంజు ఈ టోర్నీలో కనీసం మూడు సెంచరీలు చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వెస్టిండీస్‌పై 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఇన్నింగ్స్‌ను ప్రస్తావిస్తూ, తాను కొంచెం కఠినంగా మాట్లాడుతున్నట్లు అనిపించినా ఒక అభిమానిగా సంజు ఆ మూడు సెంచరీలు పూర్తి చేసి ఉండాలని కోరుకున్నట్లు అశ్విన్ తెలిపారు. కేవలం 10 సింగిల్స్ తీసి ఉంటే అతను సులభంగా సెంచరీ మార్కును అందుకునేవాడని, కానీ సంజు ఎప్పుడూ తన వ్యక్తిగత మైలురాళ్ల కోసం పాకులాడడని కొనియాడారు. ఉద్దేశపూర్వకంగా బ్యాటింగ్ చేస్తూ జట్టును ముందుకు తీసుకెళ్లడమే సంజు ప్రత్యేకతని, సెంచరీ గురించి ఆలోచించకుండా పెద్ద షాట్లు ఆడుతూ అవుట్ అవ్వడం వల్లే అతను అందరికీ ఇష్టమైన ఆటగాడిగా మారాడని అశ్విన్ వివరించారు. అంత గొప్పగా ఆడి కూడా వ్యక్తిగత రికార్డులు సాధించలేకపోవడం ఒక సీనియర్‌గా తనకు బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రపంచకప్‌లో సంజు శామ్సన్ మొత్తం 321 పరుగులు చేయడమే కాకుండా, అత్యంత కీలక సమయాల్లో అద్భుతంగా రాణించారు. వెస్టిండీస్‌పై 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌ను సెమీఫైనల్‌కు చేర్చగా, ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మరియు న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లలో వరుసగా 89 పరుగుల చొప్పున చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. టోర్నీ ఆరంభంలో అవకాశాలు రాకపోయినా, వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్’గా నిలిచిన సంజు శామ్సన్ ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారారు.




# టీమిండియా నెక్స్ట్ టార్గెట్ అదే..

## పక్కాగా 2026 ‘రోడ్ మ్యాప్’!

## ప్రపంచ విజేతకు 96 రోజుల విరామం.. జూన్ నుంచి మళ్లీ బిజీ

## ఐపీఎల్ తర్వాత అఫ్గాన్‌తో పోరు..

**ఢిల్లీ:** సొంత గడ్డపై టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడి, అజేయ శక్తిగా నిలిచిన టీమిండియా ప్రస్తుతం ఆ విజయానందాన్ని ఆస్వాదిస్తోంది. అహ్మదాబాద్ ఫైనల్‌లో కివీస్‌ను చిత్తు చేసి ట్రోఫీని గెలుచుకున్న భారత ఆటగాళ్లు.. ప్రస్తుతం కుటుంబాలతో గడుపుతున్నారు. అయితే, భారత జట్టు మళ్లీ బ్లూ జెర్సీ ధరించి అంతర్జాతీయ మైదానంలోకి ఎప్పుడు అడుగుపెడుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, ప్రపంచ విజేతకు సుమారు 96 రోజుల పాటు అంతర్జాతీయ క్రికెట్ నుంచి విరామం లభించింది.

### ఐపీఎల్ సందడి తర్వాతే..

భారత ఆటగాళ్లు ప్రస్తుతం అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకపోయినా, ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026లో మనల్ని అలరించనున్నారు. మే 31 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో స్టార్ ప్లేయర్స్ అందరూ తమ జట్ల తరపున బరిలోకి దిగుతారు. ఐపీఎల్ ఫీవర్ తగ్గగానే, జూన్ 6 నుంచి అఫ్గానిస్థాన్‌తో జరిగే ఏకైక టెస్టు మ్యాచ్‌తో టీమిండియా తన అంతర్జాతీయ ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించనుంది.

### సీనియర్ల పునరాగమనం

అఫ్గానిస్థాన్‌తో జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచకప్ గెలిచిన ఉత్సాహంతో ఉన్న టీమిండియాకు, ఈ ఏడాది చివర్లో జరిగే న్యూజిలాండ్, ఇంగ్లాండ్ పర్యటనలు అసలైన సవాలుగా మారనున్నాయి. ఏది ఏమైనా, 2026 సంవత్సరం క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచడానికి సిద్ధంగా ఉంది.

# అమిత్ మిశ్రాపై వరకట్న వేధింపుల కేసు!

## కార్పొరేట్ కారు, రూ. 10 లక్షల నగదు కోసం వేధించారని భార్య ఆరోపణ



**కాన్పూర్:** టీమిండియా మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా డార్క్ సైడ్ బయటపడింది. అదనపు కట్నం కోసం తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ ఆయన భార్య గరిమా తివారీ కాన్పూర్ కోర్టును ఆశ్రయించడం కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట మధ్య వివాదం ఇప్పుడు న్యాయస్థానం మెట్లెక్కింది. మోడల్‌గా పనిచేసిన గరిమాకు 2019లో అమిత్ మిశ్రాతో పరిచయం ఏర్పడింది. రెండేళ్ల ప్రేమాయణం తర్వాత వీరిద్దరూ 2021 ఏప్రిల్‌లో వివాహం చేసుకున్నారు. అయితే, పెళ్లయిన కొద్దిరోజుల నుంచే అమిత్ కుటుంబ సభ్యులు తనను వేధించడం మొదలుపెట్టారని గరిమా ఆరోపించారు. ఒక కారుతో పాటు రూ. 10 లక్షల నగదు అదనంగా తీసుకురావాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె పేర్కొన్నారు. అమిత్ తరచూ మద్యం తాగి వచ్చి తనను కొట్టేవాడని, కొన్నిసార్లు రోజుల తరబడి ఆహారం పెట్టకుండా గదిలో బంధించి వేధించేవారని ఆమె వాపోయారు. ఈ తీవ్రమైన మానసిక ఒత్తిడిని తట్టుకోలేక గతంలో ఒకసారి తాను ఆత్మహత్యకు కూడా ప్రయత్నించానని గరిమా వెల్లడించారు. స్థానిక పోలీసులు తన ఫిర్యాదును పట్టించుకోకపోవడంతోనే న్యాయం కోసం నేరుగా కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని ఆమె మీడియాకు తెలిపారు.




# నెట్టింట రామాయణం ఫోటోలు

## అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్

భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది.నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.

# సుస్మిత బర్త్‌డే..

## చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టిన రోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.





# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్ధ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# ప్రభాస్ 'స్పిరిట్'లో వైల్డ్ మాస్ యాక్షన్

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు 'రాజాసాబ్' ఫలితం తర్వాత ఇప్పుడు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, అనౌన్స్ చేసిన రోజు నుంచే భారతీయ చిత్ర పరిశ్రమలో భారీ అంచనాలను నెలకొల్పింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ చిత్రంలో ప్రభాస్ మునుపెన్నడూ చూడని విధంగా ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రభాస్ లుక్‌ను 'వైల్డ్ అండ్ మాస్' అవతార్‌లో చూపించడంతో హైప్ అంతకంతకూ పెరుగుతోంది. సందీప్ రెడ్డి వంగా తన మార్క్ రియలిస్టిక్ యాక్షన్ మరియు ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ కథను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్ర బృందం చిత్రీకరిస్తోంది. ఇది పూర్తయిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ పాటలో ప్రభాస్ మాస్ స్టెప్పులు, బాలీవుడ్ బ్యూటీ తృప్తి డిమ్రి గ్లామర్ సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని టాక్ వినిపిస్తోంది. భారీ సెట్స్, రిచ్ విజువల్స్‌తో ఈ పాటను అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించనున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా సరికొత్త ఒరవడిని సృష్టించబోతోంది. ముఖ్యంగా కథలోని ఇంటెన్సిటీకి తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రత్యేకంగా ఉండబోతోంది. టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సందీప్ వంగా తన గత చిత్రాల కంటే భిన్నమైన, పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా దీనిని రూపొందిస్తుండటంతో అటు అభిమానుల్లోనూ, ఇటు ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఈ సినిమాపై విపరీతమైన ఆసక్తి నెలకొంది.








# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ

## దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ

రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

నేటి సాక్షి
కరీంనగర్
బుధవారం
10 మార్చి 2026

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ దగ్ధం...

**రూ,8లక్షలు నష్టం.... గ్రామపంచాయతీ సర్పంచు కవిత తిరుపతయ్య నాయక్..... పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.....**



**నేటి సాక్షి,నారాయణపేట,(ఇమామ్):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం రామకృష్ణయ్య పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ సోమవారం మధ్యాహ్నం ప్రాంతంలో రెండున్నర, మూడు గంటల ప్రాంతంలో డంపింగ్ యార్డ్ పక్కన నిలిచి ఉన్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ నిప్పంటుకున్నదని రామకృష్ణయ్య పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి యశోద, రామకృష్ణయ్య పల్లి గ్రామ సర్పంచ్ పాల్వ కవిత తిరుపతయ్య నాయకులు పరిశీలించి ఇట్టి సంఘటనపై మంగళవారం నాడు ధన్వాడ పోలీస్ స్టేషన్ లో వారు ఫిర్యాదు చేసినట్లు స్థానిక విలేకరులతో తెలిపారు.

# మున్సిపాలిటీ పౌర సమాచార అధికారిని సస్పెండ్ చేయాలి....

**సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యములో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ గారి కార్యాలయ పిఐఓకి తారీకు 07-11-2025 నాడు సమాచారం కోసం దరఖాస్తు చేస్తే, పిఐఓ సెక్షన్ 6(3) ప్రకారంగా జిల్లాలోని అన్ని శాఖలకు బదిలి చేసే క్రమంలో నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయనికి బదిలీ చేస్తే, అక్కడున్న పి ఐ ఓ నిర్లక్ష్యంగా సమాచారం కోసం దరఖాస్తు చేసిన 7 అంశాలకు నిల్ అని సమాధానం ఇస్తూ, ఇందులో సెక్షన్ 4(1)(బి) అడిగిన అట్టి అంశానికి కూడా నిల్ అని సమాధానం లెటర్ పూర్వకంగా పంపించారు. ఇంత నిర్లక్ష్యంగా సమాచార హక్కు చట్టాన్ని బలహీనపరిచే విధంగా, డ్యూటీ పరంగా ఇంత నిర్లక్ష్యం చేసిన అట్టి అధికారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి గారికి కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. ఇందులో రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య,జిల్లా ఇంచార్జ్ కుర్మయ్య,జిల్లా కార్యదర్శి గజలప్ప, నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నేటి సాక్షి,నల్లబెల్లి:** మండలంలోని దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన పాతరబోయిన మనోహర్ స్వామి (27 ) సోమవారం రాత్రి కొమ్మాల జాతరకు వెళ్తున్న క్రమంలో దుగ్గొండి మండలం తొగర్రాయి మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వాహనంతో సహా కల్వర్టులో పడిపోయాడు. కల్వర్టులో పడగానే తలకు బలమైన గాయాలు అవడం వలన మనోహర్ స్వామి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ నిమిత్తం మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల భారీ ఎత్తున పాదయాత్ర....

**ధన్వాడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల నరసింహులు.....**



**నేటి సాక్షి నారాయణపేట,(ఇమామ్ సాబ్):** ప్రజా సమస్యలపై ఈనెల 25న నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మరికల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ధన్వాడ మండల టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింలు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయిందన్నారు. వివిధ మండలాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం కోసం కెసిఆర్ పనిచేయడం జరిగిందని ఆయన వివరించారు. నేటికీ రైతుబంధు కోసం రైతులు నిద్రాహారాలు మాని, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఎదురుచూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సంక్షేమ పథకం అందాలంటే కేవలం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అందుతాయి అన్నారు. పాదయాత్రకు ధన్వాడ మరికల్ మండలాల ప్రజలు భార్య తన తరలిరావాలన్నారు ఈ పాదయాత్ర కేసీఆర్ కలిసి ప్రజా సమస్యలపై విన్నవించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇట్టి పాదయాత్రను విజయవంతం చేయాలని మరికల్ ధన్వాడ మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలను కోరారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి



- దేశవ్యాప్తంగా ఘన నివాళులు
- మహిళా విద్యకు మార్గం చూపిన అక్షర యోధురాలు సావిత్రిబాయి పూలే
- అణగారిన వర్గాల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహానుభావి
- అవమానాలు, దాడులు ఎదురైనా వెనకడుగు వేయని మహిళా సంస్కర్త
- సమాజ మార్పుకు విద్యే ఆయుధమని నిరూపించిన మహోన్నత మహిళ
- అక్షర యోధురాలు - సావిత్రిబాయి పూలేకు నివాళి

**నేటి సాక్షి మహబూబాబాద్:** భారతదేశ చరిత్రలో మహిళా విద్యకు మార్గం చూపిన మహనీయులలో ముందువరుసలో నిలిచే పేరు సావిత్రిబాయ్ పూలే . మహిళలు చదవడం పాపంగా భావించిన కాలంలో విద్యా దీపం వెలిగించి సమాజంలో గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తిత్వం ఆమెది. మార్చి 10న ఆమె వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఆమె సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నారు.

చీకటిలో వెలుగులా నిలిచిన మహిళ

19వ శతాబ్దంలో భారతదేశంలో చదువు అనేది కొద్దిమంది వర్గాలకు మాత్రమే పరిమితమైంది. ముఖ్యంగా మహిళలకు విద్య అందుబాటులో ఉండేది కాదు. అలాంటి కఠిన పరిస్థితుల్లో మహిళలకు, దళితులకు విద్య అందించాలని సంకల్పించి సమాజంలో కొత్త మార్గాన్ని చూపింది సావిత్రిబాయి పూలే. ఆమె కేవలం ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక సంస్కర్తగా కూడా గుర్తింపు పొందారు.

జ్యోతిరావు పూలే ప్రోత్సాహం

సావిత్రిబాయి జీవితంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఆమె భర్త జ్యోతిరావు పూలే . ఆయన ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి చదువుకోవడం ప్రారంభించారు. విద్య శక్తిని అర్థం చేసుకున్న తర్వాత ఆమె దానిని ఇతర మహిళలకు కూడా అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు. ఈ సంకల్పంతో 1848లో మహిళల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేశారు.

అవమానాలు – అడ్డంకులు

సావిత్రిబాయి పూలే విద్యా ఉద్యమం ప్రారంభించిన రోజుల్లో సమాజం తీవ్ర వ్యతిరేకత చూపింది. ఆమె పాఠశాలకు వెళ్లే సమయంలో కొందరు వ్యక్తులు ఆమెపై రాళ్లు, మట్టి, పేడ విసిరేవారు. అవమానాలు, అవహేళనలు ఎదురైనా ఆమె ఎప్పుడూ వెనక్కి తగ్గలేదు.

ఆమె తన బ్యాగులో ఎప్పుడూ ఒక అదనపు చీరను ఉంచుకునేవారు. ఎవరు పేడ లేదా మట్టి విసిరినా ఆ చీరను మార్చుకుని మళ్లీ పిల్లలకు పాఠాలు చెప్పేవారు. “ఈరోజు నాపై విసిరే రాళ్లౌ రేపు నా పిల్లలకు పూలబాటలు వేస్తాయి” అన్న విశ్వాసంతో ఆమె తన పోరాటాన్ని కొనసాగించారు.

అణగారిన వర్గాల కోసం సేవ

సావిత్రిబాయి పూలే కేవలం మహిళలకే కాకుండా అణగారిన వర్గాలకు కూడా విద్య అందించడానికి కృషి చేశారు. ఆ కాలంలో దళితులకు చదువు చెప్పడం కూడా పెద్ద నేరంగా భావించబడేది. అయినప్పటికీ ఆమె సమాజంలోని అసమానతలను ఎదుర్కొంటూ విద్య ద్వారా సమానత్వాన్ని తీసుకురావాలని కృషి చేశారు.

ఆమె ప్రారంభించిన పాఠశాలలు వేలాది మంది బాలికలకు, అణగారిన వర్గాలకు విద్య అందించాయి. ఈ ప్రయత్నాలు భారతదేశంలో సామాజిక సంస్కరణలలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచాయి.

సేవలోనే తుదిశ్వాస

సావిత్రిబాయి సేవలు కేవలం విద్యారంగానికే పరిమితం కాలేదు. 1897లో పూణే నగరంలో ప్లేగు వ్యాధి విస్తరించిన సమయంలో ఆమె రోగులకు సేవ చేయడానికి ముందుకు వచ్చారు. బాధితులను స్వయంగా ఆసుపత్రులకు తీసుకెళ్లి చికిత్స అందించే ప్రయత్నం చేశారు.

ఒక రోజు ప్లేగుతో బాధపడుతున్న చిన్నారిని తన భుజాన మోసుకుని ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో ఆమెకు కూడా ఆ వ్యాధి సోకింది. చివరికి 1897 మార్చి 10న ఆమె కన్నుమూశారు. సేవలోనే ప్రాణాలు అర్పించిన మహోన్నత మహిళగా ఆమె చరిత్రలో నిలిచిపోయారు.

సమాజానికి స్ఫూర్తి

సావిత్రిబాయి పూలే కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సామాజిక ఉద్యమానికి ప్రతీక. నేడు కోట్లాది మంది మహిళలు విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు పొందుతున్నారంటే, దానికి పునాది ఆమె వేసిన విద్యా ఉద్యమమే.

ఆమె చెప్పిన సందేశం ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది:

“విద్య లేకపోతే వివేకం నశిస్తుంది, వివేకం లేక నీతి పోతుంది, నీతి లేక అభివృద్ధి ఆగిపోతుంది. అందుకే ప్రతి ఒక్కరూ చదువుకోవాలి.”నిజమైన నివాళి

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె ఆశయాలను స్మరించుకోవడం మాత్రమే కాదు, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించడం ద్వారా ఆమెకు నిజమైన నివాళి అర్పించవచ్చు.

చదువుల తల్లి, విప్లవ వనిత సావిత్రిబాయి పూలే చూపిన మార్గం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆమె ఆశయాలు సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారతకు చిరస్థాయిగా నిలిచే దీపస్తంభంలా వెలుగుతూనే ఉంటాయి

# గజ్వేల్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఈనెల 26న పోలింగ్ - 78 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగం



**నేటి సాక్షి గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సివిల్ కోర్టులో పనిచేస్తున్న న్యాయవాదుల గజ్వేల్ బార్ అసోసియేషన్ ఎన్నికలను ఈనెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ప్రశాంత్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికల ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్ కోర్టు పరిధిలో పనిచేస్తున్న మొత్తం 78 మంది న్యాయవాదులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బార్ అసోసియేషన్‌కు సంబంధించిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ఖజాంచి తదితర ముఖ్యమైన పదవులకు ఎన్నికలు నిర్వహించబడనున్నాయి. బార్ అసోసియేషన్ నిర్వహణ, న్యాయవాదుల సంక్షేమం, కోర్టు కార్యకలాపాల సమన్వయం వంటి అంశాల్లో ఈ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించేందుకు మూడు రోజులపాటు అవకాశం కల్పించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి, నిర్ణీత తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఎన్నికలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గోపాల్ రావు, వి.వి. రమణ, కాళీ ప్రసాద్, ఏపీఎస్ రాజు, వి. శ్రీనివాస్, గడీల శ్రీనివాస్, కిరణ్, భాగయ్య, పండరి, సుదర్శన్, కనకయ్య, ఉమారాణి, అనూష, అంజలి తదితరులు పాల్గొన్నారు. అలాగే గజ్వేల్ కోర్టు పరిధిలో పనిచేస్తున్న పలువురు న్యాయవాదులు కూడా ఈ సమావేశంలో హాజరై ఎన్నికల నిర్వహణపై చర్చించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరిగేలా న్యాయవాదులందరూ సహకరించాలని ఎన్నికల అధికారి ప్రశాంత్ కోరారు. ఈ ఎన్నికల ద్వారా కొత్త కమిటీ ఏర్పడి న్యాయవాదుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై మరింత చురుకుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాయి బ్రాహ్మణులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలి



**నేటిసాక్షి ,ములుగు ప్రతినిధి :** తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం మంగపేట మండలం మహాసభ కొత్తపల్లి సునీల్ అధ్యక్షతన మంగళవారం స్థానిక శివాలయంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న సందర్భంలో సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు అలాగే కార్పొరేట్ అధిపతులు క్షవరవృత్తిపై దాడి చేస్తున్నారు కనుక వృత్తిపై పూర్తి హక్కులు కలిగి ఉండడానికి అలాగే దేవాలయాలు జాతరలో కూడా అన్యాయం జరుగుతుంది అన్నారు గ్రామీణ ప్రాంతాలలో కూడా శుభ అశుభ కార్యక్రమాలలో సరియైన విధానాలు లేకపోవడం మూలాన కూడా అనేకమైన ఇబ్బందులు జరుగుచున్నవి అన్నారు కనుక నాయి బ్రాహ్మణ వృత్తిదారులు ఉద్యోగులు వ్యాపారస్తులు రాజకీయ రంగాలలో ఉన్నవారు సైతం ఐక్యం అయి ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఎనగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర నరేష్ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, చిక్కుల్ల వెంకటేష్, ఓదెల శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, దాగం సత్యం,, కొత్తపెల్లి లింగయ్య, కోడెపాక యాదగిరి, ముత్యాల యాదగిరి, కొట్నాల కుమార్, ముక్కెర లక్ష్మయ్య, కొత్తపెల్లి సురేష్, సంతోష్,దాగం నారాయణ, శ్యామ్,, దామరకుంట రవి, కొత్తపెల్లి రవి,ప్రవీణ్, మురళి, సంతోష్ మొగులుట్ల సత్యనారాయణ,, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మహిళామణులు ముందడుగు

## పిఆర్‌టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష





**నేటి సాక్షి, ఆత్మకూరు:** ఆత్మకూరు మండల విద్యాశాఖ పరిధిలోనీ, కృష్ణాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో మహిళా మణులు అన్ని రంగాలలో ముందడుగు వేశారని పిఆర్‌టియు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష, తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మనోరంజని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మండల విద్యాధికారి మేరీ మార్గరెట్, గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఉమారాణి, వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భముగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం వారికి విద్య, సమానత్వం, గౌరవం, రక్షణ కల్పించాలని. స్త్రీ యొక్క అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు తరపున మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, మెమొటోలు చేతికి అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పిఆర్‌టియు మహిళ ఉపాధ్యాయుల కోసం 5 ప్రత్యేక సెలవులు, పిల్లల వయస్సు పరిమితి లేకుండా 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్, మెటర్నిటీ లీవ్ సౌకర్యాలను సాధించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు మహిళల అభ్యున్నతి కోసం మనమందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.ప్రదీప్ కుమార్, జి.హనుమంతు, ఉపాధ్యాయులు నూరుల్లా, జనార్ధన్ రావు, శోభన్ బాబు, తదితరులు అన్ని పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళనకరం

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై టీఆర్‌ఎస్వి రాష్ట్ర నాయకులు రవి గౌడ్ ఆగ్రహం



**నేటి సాక్షి సిరిసిల (శివకుమార్):** గురుకుల విద్యాసంస్థల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద టీఆర్‌ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గురుకుల బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం కారణంగా సుమారు 15మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నా ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అదే వ్యవస్థను భ్రష్టు పట్టించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉండటం బాధాకరమని తెలిపారు. గురుకులాల్లో ఆహార నాణ్యతపై ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగినా కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం గురుకుల వ్యవస్థను మెరుగుపరచాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె. అప్రోచ్, అరికెల వినయ్ కుమార్, మార్గం కార్తికేయ, సాయి నవీన్, ఎస్.కె జుబేర్ లింగంపల్లి అబ్బి అనురిత్ శివ పాల్గొన్నారు

# చిలుకూరు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



- బడ్జెట్ లో బీసీలకు 50వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ .
- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య.

**నేటి సాక్షి ..చిలుకూరు :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లుట్ల కనకయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బిసి సబ్ ప్లాన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని బీసీల సంక్షేమానికి,అభివృద్ధికి బడ్జెట్లో 50వేల కోట్ల రూపాయలు కేటాయించి వాటిని నిష్పక్షపాతంగా ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పుష్పలతకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిలుకూరు గ్రామ శాఖల కార్యదర్శులు షేక్ సాహెబ్ అలీ చిలువేరు ఆంజనేయులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, బాలబోయిన మహేష్, మాదారపు కొండలు, కొండ రాములు, దొడ్డ నాగేశ్వర్ రావు, మాదారపు లక్ష్మయ్య, షేక్ జానీ, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ కాజా, కొడారు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖబ్రస్థాన్ మసీద్ లా దగ్గర పరిశుద్ధ పనులు వెంటనే చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా చెన్నూర్ అసెంబ్లీ పరిధిలోని ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో , పరిశుధ్య పనులు చేపట్టాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం మరియు అవసరమైన ఇతర సదుపాయాలు కల్పించాలని మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలను ఆదేశిస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో అవసరమైన శుభ్రత మరియు పారిశుధ్య పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రజలు ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునే విదంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఇలా చేయడం వల్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని మహమ్మద్ ఇలియాజుద్దీన్ పేర్కొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**నేటి సాక్షి-మేడిపల్లి :** మేడిపల్లి మండలం మాచపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయి 10.03. 26 మంగళవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమై మూడు రోజులు సాగనున్నాయి మొదటిరోజు గణపతి పూజ పుణ్య ఆవచము రక్షబంధము అఖండ దీపారాధన అంకురార్పణ నూతన ఉత్సవమూర్తులకు జలధివాసం తీర్థ ప్రసాద వితరణ రెండవ రోజు ఈ ఆగశాల ప్రవేశం మూడవరోజు నిత్య హోమం మహా పూర్ణ ఒత్తి అపాద్భుతం ఉత్సవ విగ్రహా ప్రాణ ప్రతిష్ట బలి హరణ జరగనున్నాయి ఈ కార్యక్రమంలో మాచపూర్ వాస్తవ్యులు పెట్టేరి రాజశేఖర్ వైష్ణవి, దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు ప్రతి సంవత్సరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న వీరి కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామాలను పరిశీలించిన ఆఫీసర్



**నేటి సాక్షి నారాయణపేట,(ఇమాంసాబ్):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన అంశాలు విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ అన్నారు. మరికల్లో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన పారిశుధ్య పనులను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పావని, ఎంపీఓ, సర్పంచ్‌లు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం పై ఆలోచిస్తా...

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్, (పూరెళ్ల బాపు ):** కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తానని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మరోసారి సంచలన వాఖ్యలు చేశారు. జగిత్యాల ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మార్పుపై మాట్లాడుతూ..జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక రోజే కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై కొంత ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆనాడే ఊహించానని పేర్కొన్నారు. అంతే తప్పా ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్లలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మిత్రులు, కార్యకర్తలు సూచనలు, సలహాలు తీసుకుంటానని సమయం, సందర్భం వచ్చినప్పుడు తగిన నిర్ణయం తీసుకుంటానని జీవన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# బాలల భద్రత మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం




**నేటి సాక్షి,నల్లబెల్లి :** మండలంలోని నల్లబెల్లి, రంగాపురం, మూడుచేక్కల పల్లె, నారక్క పేట, గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో బాలల భద్రత, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి పి .బిక్షపతి రావు పాల్గొని మాట్లాడుతూ.... డ్రగ్స్ కు విద్యార్థులు బానిసలు కావద్దని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎలాంటి డ్రగ్స్ రహిత పదార్థాలను వాడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, ఎమ్మార్వో ముప్పు కృష్ణ, డాక్టర్ ఆచార్య, నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, డాగల రాజేష్, పంచాయతీ కార్యదర్శి దర్మేందర్ వార్డు సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన సన్ రైజ్ స్కూల్ విద్యారులు




**నేటి సాక్షి-మేడిపల్లి:** జనవరి 30, 2026 రోజున 32 దేశాలలో 1 నుండి 10 వ తరగతి వరకు నిర్వహించిన అంతర్జాతీయ మ్యాస్ బలంపియాడ్ ఫలితాలు నిన్న విడుదల కాగా ఈ పరీక్షలో జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పోరుమళ్ళ గ్రామానికి చెందిన సన్ రైజ్ స్కూల్ విద్యార్థులు 100కు పైగా, 100లోపు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. వాసం మనశ్విన్, జాతీయ స్థాయి 4వ ర్యాంకు, మరిపెల్లి సాన్విత,7వ ర్యాంకు చిట్యాల పరిమిత,15 వ ర్యాంకు, పానుగంటి సూర్య చరణ్, 20 వ ర్యాంకు, మార్గం రిషీక, 22వ ర్యాంకు సాధించినట్లుగా స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్వర్డ్ జోయల్ తెలిపారు. మారుమూల ప్రాంతంలో చదువుతూ పట్టణాలకు దీటుగా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన ఉపాధ్యాయు లను ప్రిన్సిపాల్, డైరెక్టర్ తౌటి తిరుపతి రెడ్డి,అభినందించారు .

# పదవ తరగతిలో మంచి మార్కులు సాధించలి.

### స్థానిక వ్యాపారవేత్త కాల్వ శ్రీనివాస్ యాదవ్



**నేటి సాక్షి, జగిత్యాల, (గుండ ప్రశాంత్ గౌడ్ ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న కస్తూరిబా బాలికల హాస్టల్ లో మంగళవారం వరలక్ష్మి కిరాణం గొల్లపల్లి స్థానిక వ్యాపారవేత్త. కాల్వ శ్రీనివాస్ యాదవ్. పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ చేసినరు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి మీ జీవితానికి ఒక తొలి మెట్టుగా జీవితాన్ని తీర్చిదిద్దుతుంది కాబట్టి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించలని అన్నారు. ఎస్.ఓ. పద్మా మాట్లాడుతూ మా విద్యార్థులకు ప్రోత్సాహానికి పెన్నులు పరీక్ష ప్యాడ్స్ ఇచ్చినందుకు వారి విద్యా జీవితంలో విజయాలు సాధించడం కొరకు సహకరించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, 8వ వార్డు సభ్యులు ఆవుల చంద్రశేఖర్,సామాజిక సేవ కార్యకర్తలు సాతల లక్ష్మణ్, గంగాధర మధుసూదన్, రంగు సాగర్, కట్ట రవి, సందేవేణి సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# సావిత్రి బాయ్ పూలే వర్ధంతి

### ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మందడి ఇజ్రాయిల్



**నేటిసాక్షి,తిరుమలాయపాలెం (రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండల కేద్రంలో పాలేరు నియోజకవర్గ ప్రజా సంఘాల ఐక్యవేది అధ్యక్షుడు మందడి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రి బాయ్ పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారిని, సంఘ సంస్కర్త సావిత్రిబాయ్‌పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానంగా చదువుకొని అన్నీ రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించిలాని స్త్రీల విద్య కోసం ఎంతో కృషి చేశారని వారి సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలేటి రంగయ్య, తూమాటి అజరయ్య, బోడ జగన్, పప్పుల ప్రసాద్, పప్పుల శ్రీనివాసరావు, గుగులోత్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణం

### నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు





**నేటి సాక్షి ,తొగుట:** మండల కేంద్రంలో తొగుటలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయము 17 వ వార్షికోత్సవం సీతా, రామచంద్ర కళ్యాణం శ్రీ మదానంద స్వామి శ్రీ దుర్గాప్రసాద్ స్వామి ఆశీర్వణనలతో కనుల పండుగగా సీతారామాంజనేయ దేవాలయంలో కళ్యాణం గ్రామ పురోహితులు పార్నంది జయరామశర్మ సీతారామ కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయ నిర్వాహకులు నల్లబెల్లి అంజలి ఆంజనేయులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రతి సంవత్సరం సీతారామ కళ్యాణం ఘనంగా,నిర్వహిస్తున్నామని దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నవారు, సర్పంచ్ పాగాల శోభ కొండల్‌రెడ్డి క్యాస పద్మ చంద్రశేఖర్ క్యాస రాజకుమార్ పాగాల విజయ యాదవ రెడ్డి బాల్ రెడ్డి సిద్ధి నరసింహారెడ్డి సుతారి రమేష్ బాబురావు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాగజ్నగర్‌లో మహిళల దినోత్సవం



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో నేడు కమిషనర్ బి తిరుపతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్పర్సన్ షాహిన్ సుల్తానా , వైస్ చైర్ పర్సన్ అనిత కొత్తపల్లి , మహిళా కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలందరూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడడం జరిగింది మరియు మ్యూజికల్ చైర్ , వివిధ రకాల ఆటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మహిళా సిబ్బంది , మెప్మా సిబ్బంది, ఆర్పీలు మున్సిపల్ ఉద్యోగులుకార్మికులు పాల్గొనడం జరిగింది.

# హ్యాట్రిక్ కొట్టిన రేవంత్ రెడ్డి

- రైతు బంధు మూసి రైతు భరోసా పేరుతో కొత్త రాజకీయ ఆట?
- అందరికీ ఇచ్చిన రైతు బంధు స్థానంలో ఎంపిక చేసిన వారికి మాత్రమే నిధులా?
- రైతుల నోటికి వచ్చిన ఆశలను ఆపేసిందా ప్రభుత్వరా తెలంగాణ వ్యాప్తంగా ఆగ్రహం




**నేటి సాక్షి మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమైన పథకంగా నిలిచిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసి, దాని స్థానంలో రైతు భరోసా అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం పై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రైతుల మధ్య పెద్ద వివాదానికి దారితీస్తోంది. గతంలో ప్రతి రైతుకు సమానంగా అందిన రైతు బంధు నిధులను ఇప్పుడు పరిమిత వర్గాలకే ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

గత ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు పథకం వల్ల తెలంగాణలో లక్షలాది మంది రైతులు ప్రయోజనం పొందారు. పంటల సీజన్ ప్రారంభంలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంతో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి రైతులకు పెద్ద సహాయం అయ్యేది. ముఖ్యంగా చిన్న మరియు మధ్య తరహా రైతులకు ఈ పథకం జీవనాధారంగా మారిందని అనేక రైతు సంఘాలు చెబుతున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని నిలిపివేసి రైతు భరోసా పేరుతో కొత్త పథకం తీసుకురావడం రైతుల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తోంది. రైతు భరోసా పథకం అమలులో స్పష్టత లేదని, ఎవరికి ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనే విషయంలో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇక మరోవైపు గతంలో రైతు బంధు పథకాన్ని వికలాంగుల సమితి సహా అనేక సామాజిక సంస్థలు ప్రశంసించాయి. రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగానికి ఊతం లభించిందని వారు పేర్కొన్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా నిలిపివేయడం సరైన నిర్ణయం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రైతు భరోసా పథకం అమలు విధానం పై గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. చాలా మంది రైతులు తమకు ఈ పథకం కింద నిధులు అందుతాయా లేదా అనే సందేహంతో ఉన్నారు. ఇప్పటికే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఇది మరింత భారంగా మారుతుందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై స్పష్టత ఇచ్చి రైతులందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతు ఉద్యమాలు జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో రైతు సంక్షేమం పేరుతో తీసుకున్న ఈ నిర్ణయం చివరకు రైతులకు మేలు చేస్తుందా లేక మరిన్ని సమస్యలకు దారి తీస్తుందా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# పశువులకు ఉచిత గాలికుంట వ్యాధి నివారణ కార్యక్రమం...

- డాక్టర్ బి. మమత ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం..
- రైతుల ఆర్థిక బలానికి పశువుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం..
- మొగిలిచర్ల సత్యనారాయణ (సర్పంచ్)



**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్):** మునగాల మండలం రేపాల గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా టీకాలు వేయడంతో పాటు పశుపాలకులకు పశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పశువైద్య అధికారి డాక్టర్ బి. మమత తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. రైతులు తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అలాగే రేపాల గ్రామంలో ( మార్చి 10 నుండి16వ తేదీల వరకు ) సీతనాగారం( 17నుండి 20వ తేదీల వరకు ) జగన్నాధపురం ( 23 నుండి 28వ తేదీ వరకు ) నరసింహుల గూడెం ( 30 నుంచి ఏప్రిల్ 04వ తేదీ వరకు) విజయ రాఘవాపురం( ఏప్రిల్ 06 నుండి09వ తారీకు వరకు) శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రేపాలగ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ పాల్గొని ఆయన మాట్లాడుతూ. రైతుల అభివృద్ధిలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తుందని, పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో కొనసాగడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, ఎల్ఎస్ఏ ప్రమీల,గోపాలమిత్ర శీను గ్రామ ప్రజలు పశుపాలకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడి రైతులు పశువుల కు తప్పనిసరిగా టీకా వేయించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా:** పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం రాజంపేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక, పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 100 శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ పారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అవసరమైన మందులను అందిస్తుందని, జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రణాళికలను, లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, నర్సరీ లను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించాలని, నర్సరీలలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని ద్వారక గ్రామంలో గల షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన తీరు అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య బోధన చేయాలని, వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని గోదావరి నది తీరం సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వెల్గనూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలానికి పరిశీలించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాబోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించి పల్లె దవాఖాన ను సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవసరమైన భూములను పరిశీలించి వివరాలతో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు.

# రేపాల పశువైద్య అధికారి డాక్టర్ బి. మమతకు ఘన సత్కారం..



- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ బి. మమత
- మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా ఉద్యోగిగా గుర్తింపు
- పశుసంవర్ధక రంగంలో సేవలకు గాను అవార్డు..
- రేపాల గ్రామ పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అధికారి
- గ్రామీణ ప్రాంతంలో పశువైద్య సేవలకు ప్రశంసలు
- మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ అభివృద్ధికి మార్గదర్శకులవుతున్నారు.
- జిల్లా ఎస్పీ నరసింహ

**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామ పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న పశువైద్య అధికారి డాక్టర్ బి. మమత ప్రత్యేక అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా డాక్టర్ బి. మమత అవార్డు స్వీకరించారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో కృషి చేస్తూ రైతులకు, పశుపాలకులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. గ్రామీణ ప్రాంతంలో పశుసంవర్ధక రంగ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ బి. మమత సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుండి సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన




**నేటి సాక్షి తొగుట..( వడ్డే నరసింహులు):** పాఠశాలల్లో చేపట్టే వినూత్న కార్యక్రమాల్లో భాగంగా.. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా యు.పి.ఎస్ పెద్ద మసాన్ పల్లి విద్యార్థులు ప్రతి మంగళవారం రహదారి కూడలిలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తున్నారు.గత పది వారాలుగా ప్రతి మంగళవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలియజేశారు. విద్యార్థులతో బ్యానర్ మరియు రోడ్డు భద్రతా నియమాలతో కూడిన పేకార్డులను ప్రదర్శింపజేస్తున్నామన్నారు. నియమాలు పాటించని వాహనదారులను ఆపి వారికి నియమాలను తెలియజేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా నియమాలు పాటించే వారికి స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమ ప్రేరణతోనే గ్రామ సర్పంచ్ శ్రీ పన్యాల ప్రవీణ్ రెడ్డి గారు గ్రామంలోని ద్విచక్ర వాహనదారులందరికీ ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.గత జనవరిలో గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్వయంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ గారు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్వయంగా ప్రశంసించడం జరిగింది. విద్యార్థుల ద్వారా అవగాహన కార్యక్రమాల్ని చేపట్టడం పట్ల వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా విద్యార్థులచే అవగాహన కార్యక్రమం చేపట్టడం మంచి ఫలితాలను ఇస్తోందని పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరంలో 10 వారాలుగా చేపట్టిన ఈ కార్యక్రమానికి వాహనదారుల నుండి మంచి స్పందన వచ్చింది.

# బిఎస్పి బెల్లంపల్లి ఇన్చార్జిగా గోమాస బ్రహ్మానందం

**నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**నేటి సాక్షి, మంచిర్యాల్ (శ్రీధర్ దమ్మ ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జరిగిన సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం అనంతరం, గోమాస బ్రహ్మానందం ను బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి గా నియమించిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సీనియర్ నాయకులు కాదా సి రవీందర్, గోలేటి నారాయణకు బి ఎస్ పి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్ జిల్లా ఇంచార్జి లు దాగం శ్రీనివాస్ మరియు నాగుల కిరణ్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్ ఈసీ మెంబర్ శెట్టి ప్రవళిక మరియు ఎండి మతిన్ ఖాన్ మందమరి పట్టణ అధ్యక్షు డు గాజుల శంకర్ నూతనంగా పార్టీలో చేరిన గోలేటి నారాయణ మహిళా నాయకురాలు ముల్కల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకి గాలికంటూ వ్యాధి నివారణ



**నేటి సాక్షి, జగిత్యాల( గుండ ప్రశాంత్ గౌడ్ ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశువులకి గాలికంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిల్వకోడూరు గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్,గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,వెటర్నరీ డాక్టర్ రవీందర్ గ్రామ ఉపసర్పంచ్ దీటి మహేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య మాజీ సర్పంచ్ రెవెళ్ళ సత్యనారాణ, దాసరి నారాయణ, కందుకూరి శ్రీనివాస్ వార్డు సభ్యులు తాండ్ర స్వామి కంపెల్లి మనీషా శ్రీకాంత్, చిల్వకోడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండి బుజ్జన్న, మాజీ పాక్స్ డైరెక్టర్ సికింకంతం నాగయ్య, నడిపి గంగయ్య,ముద్దం సాయికుమార్ కడమొగిలి వెటర్నరీ స్టాఫ్ గంగాధర్,రాజశ్రీ, శ్రీకాంత్, రవి, రమేష్, నిశాంత్, నర్సయ్య మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యుల గూడెంలో నూతన దేవాలయ కమిటీ ఏకగ్రీవం



**నేటి సాక్షి., చిలుకూరు:** చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో దేవాలయ కమిటీ సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మి బిక్షం, గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు.. దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా బేరి రమేష్, ఉపాధ్యక్షులు మునగాల సైది రెడ్డి ప్రధాన కార్యదర్శి దుస్సా రామ నరసయ్య సహాయ కార్యదర్శి సారెడ్డి వెంకట రెడ్డి కార్యవర్గ సభ్యులు మైలారిశెట్టి చిన్న ఎలమందయ్య, కాకి వెంకటేశ్వర్లు, ఆకులనాగేశ్వరరావు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో భగవంతుని సేవ చేసుకునే అవకాశం కనిపించిన గ్రామ పెద్దలకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆయిల్ ఫామ్ పంటలో వరి

**అంతర్ పంటల పై అవగాహన సదస్సు**



**నేటి సాక్షి. కొడిమ్యాల :** కొడిమ్యాల మండలంలోని, పూడూర్, తిర్మలాపూర్ కొడిమ్యాల.రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్. కోడిమ్యాల రైతు వేదిక లో పాల్గొనడం జరిగింది. దీనిలో ఆయిల్ పామ్ పంటలో వరి నీ అంతర పంటగా సాగు చేసే విధానం గురించి రైతులకి వివరించారు .అలాగే యూరియా యాప్ గురించి మరియు పశువుల లో వచ్చే గాలికుంటూ వ్యాధి నివారణ చర్యల గురించి వివరించడం జరిగింది.అనంతరం శాస్త్రవేత్తలతో రైతులు పరస్పర చర్చ కార్యక్రమం జరిగింది.దీనిలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, AEO గ్రీష్మ, రాజేష్, తేజస్విని, శ్రీలత, వ్యవసాయ విద్యార్థులు. రైతులు. పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి పోలీసుల భరోసా..

- నిరాశ్రయులకు నిత్యావసరాల పంపిణీ...
- మానవత్వం చాటుకున్న చందుర్తి ఖాకీలు..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మంజుల శేఖర్, రజిత దంపతుల పూరి గుడిసె సోమవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోవడంతో ఆ కుటుంబం నిరాశ్రయులైంది. ఈ విషయం మీడియా ద్వారా తెలుసుకున్న చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ జిల్లెల రమేష్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పోలీస్ అధికారులు బాధితులకు 25 కిలోల బియ్యం వంట సామగ్రి వంట పాత్రలు దుప్పట్లు అందజేశారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసులు సేవా భావంతో ముందుకు రావడంతో మండల ప్రజలు పోలీసుల సేవను అభినందిస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె దగ్ధమై ఇంట్లోని వస్తువులన్నీ బూడిదయ్యాయి. పోలీసుల సేవా భావాన్ని చూసి ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేసేందుకు పలువురు ముందుకు వస్తున్నారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాడైపోయిన విద్యుత్ వైర్లు వెంటనే మార్చుకోవాలని సూచించారు. ఇంటి వద్ద వంట చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని పిల్లలు మాచిస్ లేదా అగ్ని సంబంధిత వస్తువులతో ఆడకుండా చూడాలని కోరారు. గడ్డి గూళ్లు చెత్త వంటి సులభంగా మంటలు పట్టే వస్తువులను ఇంటి దగ్గర నిల్వ చేయకూడదని ఎక్కడైనా అగ్ని ప్రమాదం గమనించిన వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు వెల్లడించారు.

# ఎంపిడిఓకు ఘనంగా సన్మానం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొందిన దామరచర్ల అలివేలు మంగమ్మను బీసీ, ఎస్సీ, ఎస్టి కుల సంఘాల మంగళవారం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, బలహీన వర్గాలకు చెందిన ఎంపిడిఓ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా ప్రమోషన్ పొందడం అభినందనీయమన్నారు. పార్టీలకతీతంగా పేద వర్గాలకు న్యాయం చేస్తూ, తన వృత్తిలో ఎక్కడ మచ్చ లేకుండా పనిచేస్తూ పోవడం వలన నేడు ఉన్నత స్థాయి పదవి అందుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు శారద నాయక్, గిరిజన సంఘం నాయకులులక్కీ సింగ్ నాయక్, అర్జున్ నాయక్, మేష నాయక్, బైరం లక్ష్మీనారాయణ, లక్ష్మీ, సుధా, రాజేశ్వరి, సుమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బుగ్గారం ఇంచార్జి ఎంపిడివో గా వాసవి

**బుగ్గారం, జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఇంచార్జి ఎంపిడివో గా వాసవి మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎంపిడివో సుమంత్ 45 రోజుల శిక్షణ కు వెళ్లిన సందర్భంగా బుగ్గారం ఇంచార్జి ఎంపివో గా పని చేస్తున్న వాసవి కి అదనంగా ఎంపిడివో బాధ్యతలు కూడా అప్పగిస్తూ ఈ నెల 7న ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి ఉత్తర్వుల ప్రకారం మంగళ వారం ఆమె ఇంచార్జి ఎంపిడివో గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోయి మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కూడా మండలంలోని అన్ని గ్రామాలలో విజయ వంతం అయ్యేలా చూస్తానని తెలిపారు.



TGTEL/25/A1737 | NETI SAKSHI



# కోరుట్లలో 'ల్యాండ్ జిహాద్'!

## ఏకంగా.. 'దేవ్ జీ' తమ్ముడి భూమికే ఎసరు!

కోరుట్ల పట్టణంలో ఓ రకమైన 'భయ ప్రకంపనలు' కలవరం సృష్టిస్తున్నాయి.! నిన్న మొన్నటి దాకా.. 'లవ్ జిహాద్' అని.. 'ఫుడ్ జిహాద్' అని విన్నారు.. చూస్తున్నారు.. కొందరు అనుభవిస్తున్నారు కూడా.! కానీ, ఏం అనలేని.. చేయలేని దుస్థితి.! తన దాకా వస్తే కానీ.. 'నొప్పి విలువ' తెలీదన్నట్టు.. ఇప్పుడు కోరుట్లలో ఓ కొత్త రకమైన 'దందా' మొదలైంది. కొందరు ఓ టీంగా.. పక్కా స్కెచ్ ప్రకారం పావులు కదుపుతూ తాము 'అనుకున్న-పని'ని అవలీలగా చేసుకుపోతున్నారు.. 'చాపకింద నీరు'లా..! అదే 'ల్యాండ్-జిహాద్'.! ఎలాంటి బ్యాగ్రౌండ్ లేనోళ్లు 'వదిలేసుకుంటున్నారు'.! కొందరు 'సెటిల్‌మెంట్' చేసుకుంటున్నారు. ఇంకొందరు 'దేఖ్ లేంగే' అని ముందుకొచ్చిన వారిని 'సామ-దాన-బేధ-దండోపాయాల'తో దారికి తెచ్చుకుంటూ అడ్డూ అదుపూ లేకుండా తమ 'దందా'ను ఎదురులేకుండా సాగించుకుంటున్నారు.ఇందులో భాగంగానే..ఏకంగా మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి 'దేవ్ జీ' అలియాస్ తిపిరి తిరుపతి తమ్ముడు తిపిరి గంగాధర్ భూమిపై కన్నేసి ఖతంబట్టిచ్చేందుకు 'మాస్టర్ ప్లాన్' వేసుకున్న వైనం వెలుగులోకి వచ్చింది.ఆ దళితుల భూమిలో యజమాని మున్సిపల్ అనుమతులతో ఇంటిని నిర్మించడానికి ఏర్పాట్లు చేసుకుంటే 30 మందితో వచ్చి రాత్రికి రాత్రే బెదిరించి పునాదులు పూడ్చేసిన వైనం చర్చానీయాంశమైంది.ఈ విషయం యజమాని తిపిరి గంగాధర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా..ఆయన కూతురు తిపిరి సుమ తమ గోసను సోషల్ మీడియా ముందు వెల్లబోసుకోవడంతో వీడియో వైరలైంది.!

**- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**



- అనుమతులతో నిర్మించుకుంటున్న ఇంటిపనుల అడ్డగింత
- దాదాపు 30 మందితో వచ్చి బెదిరింపులు
- కులం పేరుతో దూషణ..చంపుతామని వార్నింగ్
- పలువురు కారకులంటూ ఠాణాలో ఫిర్యాదు.. కేసు నమోదు
- ఇంకా ఈ కాలంలోనూ.. 'ఇంత కులవివక్ష'నా.? అంటూ 'తిప్పిరి సుమ' వేదనతో చేసిన వీడియో వైరల్
- కోరుట్ల పట్టణంలో 'భయ ప్రకంపనలు'



## ఈ భూమి మాది.. మేం కొనుక్కున్నాం.!

కోరుట్ల పట్టణంలోని కృష్ణ మందిరం ముందు నేషనల్ హైవేకు ఆనుకుని ఉన్న తమ భూమిలో నిర్మాణ పనులు చేపట్టగా కొంతమంది వ్యక్తులు అడ్డంకులు సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తిప్పిరి సుమ మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి తిప్పిరి గంగాధర్ కుటుంబానికి చెందిందని, తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.కోరుట్ల పట్టణంలో వెలుగులోకి వచ్చిన భూమి వివాదం ఇప్పుడు పాత దస్తావేజులతో మరింత చర్చనీయాంశంగా



మారింది.తిప్పిరి గంగాధర్ తన భూమికి సంబంధించిన 1980 సేల్ డీడ్, 2012 సవరణ దస్తావేజు, 2023 మున్సిపల్ నిర్మాణ అనుమతులను చూపిస్తూ తమ హక్కు చట్టబద్ధమని పేర్కొన్నారు.కోరుట్ల పట్టణంలోని కృష్ణా మందిరం ఎదుట సర్వే నంబర్ 298లో ఉన్న భూమికి సంబంధించి వివాదం చినికి చినికి గాలివానగా మారుతోంది. ఈ భూమి తమదేనని తిప్పిరి గంగాధర్ పేర్కొంటూ పలు పాత దస్తావేజులను బయటపెట్టారు.1980లో మొదటి సేల్ డీడ్ ఈ భూమికి సంబంధించిన మొదటి విక్రయ దస్తావేజు 29 ఫిబ్రవరి 1980న నమోదైనట్లు రికార్డులు చూపిస్తున్నాయి. ఆ దస్తావేజు ప్రకారం పోతని రాజుబాయి పేరుతో సర్వే నంబర్ 298లోని 494 గజాల భూమిని కొనుగోలు జరిగినట్లు పేర్కొన్నారు. ఆ సమయంలో రూ.10,000కు ఈ భూమి విక్రయం జరిగినట్లు పత్రాల్లో ఉంది.అనంతరం 2012లో సవరణ దస్తావేజు నమోదు చేసినట్లు తెలిపారు. పోతని భూమయ్య నుంచి తిప్పిరి గంగాధర్ పేరున భూమి హక్కులు బదిలీ అయినట్లు ఆ పత్రాల్లో నమోదు చేసినట్లు వారు పేర్కొంటున్నారు.ఇదే స్థలంలో ఇల్లు నిర్మించేందుకు కోరుట్ల మున్సిపాలిటీ నుంచి టీఎస్‌బీపాస్‌విధానంలో అనుమతి పొందినట్లు గంగాధర్ తెలిపారు. 2023 జూలై 12న కోరుట్ల మున్సిపాలిటీ నుంచి గ్రౌండ్ ఫ్లోర్+ ఒక అంతస్తు గల నివాస గృహ నిర్మాణానికి అధికారికంగా అనుమతి మంజూరు అయినట్లు పేర్కొన్నారు.

### ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించుకునీ..

ఇక ఆయన కూతురు సుమ ఆ వీడియోలో..తన తండ్రి గంగాధర్ 1980 సంవత్సరానికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ల ఆధారంగా 2011లో ఆ భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. అయితే తమ భూమికి ఆనుకుని ఉన్న ఇంటి యజమాని చాంద్ పాషా 2014లో అదే స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు సృష్టించుకున్నట్లు ఆరోపించారు.

### జీపీఏ రిజిస్ట్రేషన్ తర్వాత వివాదం

గత ఫిబ్రవరి 7న కోరుట్లకు చెందిన వ్యాపారవేత్త, బీడీ లీఫ్ కాంట్రాక్టర్ నయీమ్ కుమారుడు అక్రమ్ చాంద్ పాషా వద్ద నుంచి జీపీఏ హోల్డర్‌గా దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపారు. అనంతరం తాము మున్సిపల్ అనుమతులతో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించగా అక్రమ్ తన అనుచరులతో వచ్చి పనులను అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

### రాత్రివేళ గుంతలు పూడ్చివేత ఆరోపణ

ఈ నెల 7న ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేస్తుండగా సుమారు 30 మంది వ్యక్తులు రాత్రి 10 గంటల సమయంలో వచ్చి తవ్విన గుంతలను మూసివేయడానికి ప్రయత్నించారని తెలిపారు. 9న రాత్రి టిప్పర్‌తో గుంతల్లో మట్టి పోసి పూడ్చివేశారని చెప్పారు. తమ భూమిలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణం జరగనివ్వమంటూ కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

### అధికారుల జోక్యం కోరిన బాధితులు

ఈ ఘటనలతో తమ కుటుంబం తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతోందని సుమ పేర్కొన్నారు. ఈ అడ్వాన్స్‌డ్ కాలంలో ఇంకా ఈ కులవివక్ష ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూమిపై నిర్మాణం జరిగేలా రక్షణ కల్పించాలని, అలాగే తమను బెదిరించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

### అనుమానితులపై కేసు నమోదు

ఇటీవల ఇల్లు నిర్మాణం కోసం పునాదులు తవ్వించిన సమయంలో మార్చి 9వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో టిప్పర్ వాహనం (టీఎస్23టీ 3358)తో కొందరు వ్యక్తులు వచ్చి తవ్విన గుంతల్లో మట్టి పోసి పూడ్చివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనతో తనకు రూ.43 వేల వరకు నష్టం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గంగాధర్ ఫిర్యాదు ఆధారంగా కోరుట్ల పోలీసులు భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టంలోని 329(3), 324(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ్, ఇలియాస్, సలాఉద్దీన్, రహీం (మోహన్‌రావ్‌పేట్), చాంద్ పాషా (శఫిక్), ఆమేర్, అర్బస్, అల్లాం ఖురేషి, మోసిన్, శేఖర్, బెజ్జారపు శ్రీనివాస్, ఎలిమి నరసింహ గుప్తపై అనుమానంగా ఉందని తిప్పిరి గంగాధర్ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.. కాగా.. ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి 'దేవ్‌జీ' కుటుంబానికి చెందిన భూమి వివాదం కావడంతో ఈ వ్యవహారం కోరుట్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అయితే.. కోరుట్లలో మెల్లమెల్లగా 'ల్యాండ్-జిహాద్' ఎటు దారితీస్తుందోనని పట్టణ ప్రజలు భయంభయంగా ముచ్చటించుకుంటున్నారు.!

